ప్రజాశక్తి

సోమవారం 29 ఏప్రిల్ 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

మాట్లాడుతున్న పూనాటి ఆంజనేయులు

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

రానున్న ఎన్నికల్లో దేశంలో మతోన్మాద బిజెపిని, దానితో జతకడుతున్న పార్టీలను ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు కోరారు. సిపిఎం ఒంగోలు నియోజకవర్గ సభ్యులు, సానుభూతి పరుల సమావేశం, ఇండియా కూటమి అభ్యర్థుల పరిచయ కార్యక్రమం ఆదివారం సుందరయ్య భవన్‌లో పార్టీ నాయకులు దామా శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఇండియా కూటమి ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి ఈదా సుధాకర్‌రెడ్డి, ఒంగోలు నియోజకవర్గ అభ్యర్థి తురకపల్లి నాగలక్ష్మి పాల్గొన్నారు. వారిని సిపిఎం నాయకులు పార్టీ సభ్యులు, సానుభూతి పరులకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పూనాటి ఆంజనేయులు మాట్లాడుతూ పదేళ్ల బిజెపి పాలనలో దేశంలో జరిగిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. పేదరికం, నిరుద్యోగం విపరీతంగా పెరిగిందన్నారు. పెరిగిన గ్యాస్, పెట్రోలు, నిత్యావసర వస్తువుల ధరల దాటికి ప్రజలు విలవిలలాడుతున్నారని చెప్పారు. దేశంలోని అనేక ప్రభుత్వరంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు కట్టబెట్టిందన్నారు. కార్పొరేట్ల అభివృద్ధికి మోడీ సర్కార్ సాగిలపడి పనిచేస్తుందన్నారు. దేశంలో నెలకొన్న సమస్యల నుంచి ప్రజలను పక్కదారి పట్టించేందుకు దేశవ్యాప్తంగా మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నారని ▶ 2లో

మేనిఫెస్టోల్లో

మద్యపాన నిషేధం ఎక్కడ?

- అడ్రస్ లేని వైసిపి అధినేత జగన్ 'దశలవారీగా హామీ'
- తెలుగుదేశం మేనిఫెస్టోలో ఎలాంటి ప్రకటన ఉంటుందో?
- మద్యం ప్రియులు ఏటా తాగుడుకు తగలేస్తోంది రూ.1620 కోట్లు.!

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

అధికారంలోకి రాగానే దశలవారీగా మద్యపాన నిషేదం అమలు చేస్తామని గత ఎన్నికల సమయంలో వైసిపి అధినేత.. ప్రస్తుతం సిఎం జగన్ ఇచ్చిన హామీ ఈ ఐదేళ్లలో అమలు కాలేదు. దాని ప్రస్తావనే లేదు. మద్య పాన నిషేధం అమలు కాకపోగా ప్రభుత్వమే దుకాణాలు పెట్టి మద్యం అమ్ముతోంది. ఇళ్ల మధ్య మద్యం దుకాణాలు వద్దంటూ మహిళలు గ్రామాల్లో ఆందోళనలు చేసినా పట్టించు కోలేదు. పైగా కరోనా సమయంలో ధరలు పెంచారు. తాగుడు మానేస్తారనే ఆలోచనతోనే ధరలు పెంచామని సిఎం జగన్ అప్పట్లో వివరణ ఇచ్చారు. దీని వల్ల పేదలు తాగుడు మానేయడం తర్వాత సంగతి వారికి ఖర్చు రెట్టింపయ్యింది. ఇప్పుడు తాజాగా వైసిపి విడుదల చేసిన నవరత్నాలు ప్లస్ మేనిఫెస్టోలోనూ మద్యపానం గురించి ప్రస్తావనే లేదు. దాని గురించి మాట్లాడితే ప్రభుత్వ ఆదాయానికి నష్టం జరుగుతుందనే భావనలో ఉన్నారు. ఐదేళ్లలో అమలు చేయనందున ఇప్పుడు మళ్లీ దాన్ని చెబితే జనం నమ్మరనే ఆలోచనతో వదిలేశారు. ఇదే జరిగింది.

తెలుగుదేశం పార్టీ కూడా ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేయనుంది. ఇప్పటికే ఎన్నికల్లో సూపర్‌సిక్స్ పథకాలను ప్రచారంలో పెట్టింది. ఇందులోనూ మద్యపాన నిషేధం లేదు. 30న ఎన్నికల మేనిఫెస్టో విడుదలకు సన్నాహాలు చేస్తున్నట్లు చర్చ సాగుతోంది. తాజాగా విడుదల చేసే దాంట్లోనైనా మద్యపాన నిషేదం ఉంటుందా? లేక మద్యం నియంత్రణకు, పేదల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఏమైనా చర్యలు తీసుకునేలా వెల్లడిస్తారా? లేదా? అనేదీ చూడాలి. ప్రస్తుతం తెలుగు దేశం మద్య నిషేదంపై ఎటువంటి చర్చ మహిళల్లో పెట్టడం లేదు. జగన్ బ్రాండ్ల వల్ల ఆరోగ్యాలు పోతున్నాయని, రూ.కోట్ల కుంభకోణాలు జరిగాయని వైసిపి నేతలపై ఆరోపణలు గుప్పించారు. వాటితోనే సరిపెట్టారే తప్ప అధికారంలోకి వస్తే మద్యపాన నిషేధం అమలు చేస్తామని విధానపరమైన ప్రకటన ఏదీ కూటమి నుంచి రాలేదు.

కుటుంబాలను గుల్ల చేస్తున్న మద్యంపై మహిళలు భగ్గుమంటున్నారు. జనాభాలో సగానికి పైగా మహిళలున్నారు. అందరూ మద్యం వద్దనే చెబుతారు. అయితే రెండు ప్రధాన పార్టీలు కూడా దీన్ని నిషేదించాలనే ఆలోచన చేయడం లేదు. ఆదాయలు పెంచుకునేందుకు దుకాణాలను నేరుగా ప్రభుత్వమే నిర్వహిస్తోంది. కొత్తగా చిన్నచిన్న పట్టణాలకు బార్లు ఇచ్చారు. ఇలా మద్యాన్ని ఇంకా విస్తరించారు. రాష్ట్ర ప్రభుత్వానికి భారీగా ఆదాయం పేదల తాగే మద్యం నుంచే వస్తోంది. అందుకే వారి ఆరోగ్యాలు ఏమైనా పట్టించుకోవడం లేదు. ఒకవైపు నాశిరకం మద్యం ఇస్తూ వారి ఆరోగ్యాలను చెడగొడుతున్నారు. ▶ 2లో

ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం

నమూనా చిత్రాలకే పరిమితం

- అరకొరగా నిజాంపట్నం హార్బర్ పనులు
- ప్రారంభం కాని వాడరేవు హార్బర్

నిజాంపట్నం హార్బర్ నమూనా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లా ఆర్థికాభివృద్ధి చెందాలంటే జిల్లాలో ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న ఆక్వా రంగానికి రాష్ట్రప్రభుత్వం ఊతం ఇవ్వాల్సి ఉంది. కానీ గడిచిన ఐదు ఏళ్లుగా ప్రభుత్వం నుంచి ప్రకటనలే తప్ప నిధులు మంజూరు కాని నేపథ్యంలో జిల్లాలో ఆక్వా పరిశ్రమ తన ఆదాయాన్ని కోల్పోయింది. దీంతో ఆక్వా రైతులు, మత్స్యకారులకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం కరువై జిల్లా ఆదాయాన్ని కోల్పోయినట్లయింది. జిల్లాలో 74 కిలోమీటర్ల మేర సముద్రతీరాన్ని దృష్టిలో ఉంచుకొని మంజూరయిన నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ పనులు అరకొరగా జరగ్గా.. వాడరేవు ఫిషింగ్ హార్బర్‌ల నిర్మాణ పనులు ప్రారంభానికి నోచుకోలేదు. ఆక్వా పార్కు పనులు కూడా నిలిచిపోయాయి.

జిల్లాలో 65 మత్స్యకార గ్రామాల్లో 54 వేల మంది మత్స్యకారులు సముద్రాన్ని నమ్ముకొని జీవిస్తున్నారు. జిల్లాలో అన్ని రకాల బోట్లు కలిపి 3,250 వరకు ఉన్నాయి. సముద్రతీర ప్రాంతంలో ఉండే మత్స్యకారులకు చేపల వేటే జీవనాధారం. ప్రతిరోజూ లోతైన సముద్రజలాల్లో వేటకు వెళ్లే మెకనైజ్డ్ బోట్లు, మోటరైజ్డ్ బోట్లను సముద్రపు ఒడ్డున నిలిపి ఉంచేందుకు జిల్లా తీరంలో ఫిషింగ్ హార్బర్లు లేకపోవడంతో మత్స్యకారులు ఇబ్బందులు పడుతూ వచ్చారు. ఈ నేపథ్యంలో చేపల వేటను మరింతగా ప్రోత్సహిస్తూ మత్స్య ఉత్పత్తులను భారీ ఎత్తున ఎగుమతులు చేసేందుకు బాపట్ల జిల్లాలోని నిజాంపట్నం, చీరాల వాడరేవుల్లో రెండు ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాలు జరపనున్నట్లు రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు నిజాంపట్నం వద్ద రూ.450 కోట్ల వ్యయంతో ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులు చేపట్టారు. రూ.250 కోట్లతో ఒడ్డుకు బోట్లు రావడానికి వీలుగా మొగ నిర్మాణాలు, మరో రూ.200 కోట్లతో జెట్టి నిర్మాణ పనులు జరగాలి. దీంతో పాటు పరిపాలనా భవనాలు నిర్మించాల్సి ఉంది. కానీ హార్బర్ నిర్మాణ పనులు సంవత్సరాలు గడుస్తున్నాయో తప్ప పూర్తయ్యింది లేదు. నిధుల మంజూరులో జరిగిన జాప్యం కారణంగా ఇప్పటివరకు 40 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయి. బోట్లు సముద్రం ఒడ్డుకు వచ్చేందుకు వీలుగా మొగ విస్తరణ, రహదారి పనులు, డ్రెడ్జింగ్ పనులు మాత్రమే అయ్యాయి. ఫిషింగ్ హార్బర్ ప్రధాన పనులు, జెట్టి నిర్మాణాలు, పరిపాలన, మత్స్యకారుల విశ్రాంతి భవనాలు, బోట్లు మరమ్మతుల షెడ్ల పనులు ఊసే లేకపోయింది. ఎప్పటికి పూర్తవుతుందో తెలియని పరిస్థితి నెలకొంది.

చీరాల వాడరేవులో రూ.450 కోట్లతో ఫ్లోటింగ్ హార్బర్ నిర్మాణానికి టెండర్లు పూర్తయ్యాయి. సముద్రపు ఒడ్డున ఉన్న 19 ఎకరాల భూమిని హార్బర్ కోసం కేటాయించారు. దీనిలో కొంత భూమి కేటాయింపుల్లో సమస్యలు తలెత్తాయి. రెవెన్యూపరంగా ▶ 2లో

గోవర్ధన్‌రెడ్డిని టిడిపిలోకి ఆహ్వానిస్తున్న చంద్రబాబునాయుడు

టిడిపిలోకి మాజీ ఎమ్మెల్యే గోవర్ధన్‌రెడ్డి

చంద్రబాబు సమక్షంలో చేరిక

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల మాజీ శాసనసభ్యులు చీరాల గోవర్ధన్‌రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆదివారం టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో తాడేపల్లిలోని చంద్రబాబు నివాసంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. 1989లో బాపట్ల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గోవర్ధన్‌రెడ్డి పనిచేశారు. తిరిగి 2009లో టిడిపి అభ్యర్థిగా బాపట్లలో పోటీ చేసి.. అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి గాదె వెంకటరెడ్డిపై స్వల్ప ఓట్లతో ఓటమిపాలయ్యారు. 2014లో జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. అప్పటినుండి వైసిపిలోనే కొనసాగుతున్న గోవర్ధనరెడ్డి ఈ మధ్యకాలంలో బాపట్ల శాసన సభ్యులు కోన రఘుపతిని వ్యతిరేకిస్తూ వస్తున్నారు. ఎలాగైనా రఘుపతిని ఓడించాలని రెడ్డి సామాజికవర్గాన్ని కూడగడుతూ వస్తున్న గోవర్ధనరెడ్డి తాజాగా చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. నాలుగు దఫాలుగా బాపట్లలో ఓటమిపాలవుతున్న తెలుగుదేశం పార్టీ గోవర్ధన్‌రెడ్డి చేరికతో బలం పుంజుకునే అవకాశాలు ఉన్నాయని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. బాపట్లలో నరేంద్రవర్మ ను గెలిపించాలని చంద్రబాబు గోవర్ధనరెడ్డికి సూచించారు. చంద్రబాబును కలిసిన వారిలో బాపట్ల పార్లమెంటు జిల్లా అధ్యక్షులు సలగల రాజశేఖర్‌బాబు, బాపట్ల అభ్యర్థి నరేంద్రవర్మ, నాయకులు భాస్కరరావు ఉన్నారు.

మేనిఫెస్టోల్లో మద్యనిషేధం ఎక్కడ.?

(మొదటిపేజీ తరువాయి)

మరోవైపు ప్రభుత్వాసుపత్రుల్లో వారి కోసం వ్యసన విముక్తి పేరుతో ప్రత్యేక వార్డులు పెడుతున్నారు. సంక్షేమ పథకాలు పేరుతో పేదల ఖాతాల్లో ఎంత వేస్తున్నారు? వారి నుంచి నెలకు మద్యం పేరుతో ఎంత లాగుతున్నారో గణాంకాలు తీస్తే ఇచ్చేది తక్కువగానూ.. లాగేది ఎక్కువగా కనిపిస్తోంది.

నెలకు ఒకరి మద్యం ఖర్చు రూ.10 వేలు.!

మద్యానికి ఒక తాగుబోతు నెలకు కనీసం రూ.10 వేలు కేటాయిస్తున్నాడు. పేదలు తాగే మద్యం సీసా ధర రూ.200కు తక్కువ లేదు. కిక్ లేదనే సాకుతో ఇప్పుడు రెండు కూడా తాగుతున్నారు. దాంట్లోకి తిండి, ఇతర అవసరాల కోసం రూ.100 కావాలి. అంటే రోజుకు రూ.300 కావాలని చెబుతున్నారు. నెలకు రూ.9 వేలకు పైగానే పెడుతున్నారు. ఏడాదికి లక్షకు పైగానే మద్యం కోసం ధారపోస్తున్నారు. ఇంట్లో ఇద్దరు తాగితే ఇంకెంత ఖర్చో చెప్పాల్సిన అవసరం లేదు. నవరత్నాల పేరుతో కుటుంబానికి ఎంత ఇస్తున్నారు? మద్యం వల్ల ప్రభుత్వం ఒక్కో వ్యక్తి నుంచి ఎంత లాగుతుందో స్పష్టంగా తెలుస్తోంది. ఇలా తాగుడుకే కూలినాలి చేసుకునే పేదల సంపాదనంతా పోతోంది.

జిల్లాలో ఏటా రూ.1620 కోట్ల మద్యం వ్యాపారం జరుగుతోంది. జిల్లాలో 252 మద్యం దుకాణాలున్నాయి. 32 బార్ అండ్ రెస్టారెంట్లు ఉన్నాయి. గొలుసు దుకాణాలు 2 వేలకు పైగానే ఉన్నాయి. వీధివీధికీ ఉన్నాయి. ఎలైట్, వాక్ ఇన్ స్టోర్లు, టూరిజం ప్రాంతాల్లోనివి 15 ఉన్నాయి. రోజుకు సాగే వ్యాపారం రూ.4.50 కోట్లు ఉంది. అంటే నెలకు తాగుడుకు తగలేస్తోన్న సొమ్ము రూ.135 కోట్లు తేలుతోంది. ఈ లెక్కన ఏడాదికి రూ.1620 కోట్లు. ఐదేళ్లలో రూ.8 వేల కోట్లుగా తేలింది. ఐదేళ్లలో జిల్లాలో పేదలకు నవరత్నాలు కింద పేదలకు అందిన దాంట్లో సగానికిపైగానే మద్యం కోసం తగలేసినట్లు అంచనా.

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలి

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు. అలాంటి మతోన్మాద బిజెపితో రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన పార్టీ కూటమి కడితే వైసిపి బిజెపి విధానాలను సమర్థిస్తుందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని, దానితో అంటకాగుతున్న టిడిపి, జనసేనను, నిరంకుశ వైసిపిని ఓడించాలని పిలుపునిచ్చారు. దేశంలో ప్రజాస్వామ్య విలువలను, మతసామరస్యాన్ని కాపాడటం కోసం ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఒంగోలు పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేస్తున్న ఈదా సుధాకర్‌రెడ్డిని, ఒంగోలు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న తురకపల్లి నాగలక్ష్మిని బలపరచాలని కోరారు. వారి గెలుపు కోసం సిపిఎం సభ్యులు, సానుభూతిపరులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు పి కల్పన, ఒంగోలు నగర కార్యదర్శి జి రమేష్, నగర నాయకులు తంబి శ్రీనివాసరావు, కొత్తపట్నం మండల నాయకులు స్వామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వెంకటేష్‌ను గెలిపించండి: బలరాం

ప్రజాశక్తి-చీరాల: నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌కు సంపూర్ణ మద్దతు తెలియజేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. ఆదివారం 31వ వార్డు కౌన్సిలర్ సల్లూరి సత్యానందం ఆ వార్డు ప్రజలతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. జరగనున్న ఎన్నికలలో ఎమ్మెల్యే, ఎంపీ వైసిపి అభ్యర్థులకు తమ ఓట్లు వేసి ఇద్దరినీ గెలిపించుకుంటామని వార్డు ప్రజలు తెలిపారు. అనంతరం వార్డులోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అధికారంలోకి రాగానే వెంటనే వాటిని పరిష్కరిస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు కోండ్రు బాబ్జి, జిల్లా కార్యదర్శి శిఖా సురేష్, నూనె నతనియల్, మేడబలి ఆరోణ్, పసుపుల అనోక్, గోపశెట్టి దేవ సహాయం, నూతలపాటి నరసింహారావు, చింత శీను, కోటి బైసన్, సల్లూరి సురేష్, బెజ్జం రాణి, సల్లూరి జోష్న, సల్లూరి లక్ష్మీ, బెజ్జం మౌనిక, మహిళలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

నమూనా చిత్రాలకే పరిమితం

(మొదటిపేజీ తరువాయి)

ఉన్న భూసమస్య పరిష్కారం కోసం నివేదిక తయారుచేశారు. టెండర్ కూడా ఖరారయింది. రెండేళ్ల క్రితం నిజాంపట్నం వచ్చిన సిఎం జగన్ వాడరేవు హార్బర్ పనులకు శంకుస్థాపన చేశారు. ఫిషింగ్ హార్బర్ నిర్మాణంలో భాగంగా సముద్రం ఒడ్డున డయాగ్రమ్ వాల్ నిర్మించాల్సి ఉంది. బోట్లు నిలిపేందుకు వీలుగా నిర్మాణాలు, ఫిష్ ఆక్షన్ హాళ్లు, చేపల నిల్వ కేంద్రాలు, చేపలు ఎండబెట్టుకునే ప్లాట్‌ఫారాలు, ఐస్‌ప్లాంట్, కోల్డ్ స్టోరేజి, విద్యుత్ సబ్‌స్టేషన్, మెరైన్ పోలీస్‌స్టేషన్, బోట్ మరమ్మతు పనుల కోసం షెడ్ల నిర్మాణాలు జరగాలి. కానీ పనులు చేపట్టవలసిన కాంట్రాక్టు సంస్థ గత పనులకు సంబంధించిన బకాయిలు ప్రభుత్వం నుంచి విడుదల కానందున వారు పనులు చేపట్టలేదని తెలుస్తోంది. దీనికి సంబంధించి నాబార్డు నిధులు కూడా విడుదల కానందున ఇప్పట్లో వాడరేవు హార్బర్ పనులు మొదలయ్యే అవకాశం లేదని భావిస్తున్నారు.

జిల్లాలో రొయ్యల ఉత్పత్తులు ఏటా 81,482 టన్నుల మేర జరుగుతున్నట్లు అంచనా. జిల్లా నుంచి శీతలీకరించిన రొయ్యల ఎగుమతులు సుమారు 10 వేల టన్నుల మేర జరుగుతున్నాయి. నిజాంపట్నం, వాడరేవు వద్ద రెండు ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాలు పూర్తయితే ఎగుమతులు మరింతగా పెరుగుతాయని భావిస్తున్నారు. హార్బర్ల నిర్మాణాలతో పాటు జిల్లాలో పలు చోట్ల ఫిష్ ల్యాండింగ్‌లు, జెట్టీల ప్రతిపాదనలు ఉన్నాయి. వీటి సామర్థ్యం సంవత్సరానికి 62 వేల టన్నుల నుంచి 70 వేల టన్నుల వరకు ఉంటుందని భావిస్తున్నారు. జిల్లాలో రెండు ఫిషింగ్ హార్బర్లతో పాటు ప్రతిపాదిత జెట్టీల నిర్మాణాలు జరిగితే జిల్లాలో మత్స్యఆధారిత పరిశ్రమలు మెండుగా వస్తాయి. కానీ జిల్లాలో ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాలు పూర్తికానందున మత్స్య పరిశ్రమల పరిస్థితి అయోమయంగా మారింది.

పెన్షన్ల పంపిణీ బాధ్యత పంచాయతీలకు అప్పగించండి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలో ఒకటో తేదీన జరిగే పెన్షన్ల పంపిణీ బాధ్యతను గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అప్పగించాలని సర్పంచ్‌ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి వీరభద్రాచారి డిమాండ్ చేశారు. ఆదివారం సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల మేరకు వాలంటీర్లు విధులకు దూరంగా ఉన్న నేపథ్యంలో గత నెలలో జరిగిన ఇబ్బందులను అధిగమించేందుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం నాయకులు రమణారెడ్డి, ప్రభుదాసు, మోహనరావు పాల్గొన్నారు.

మద్దాలికి హైదరాబాద్-2024 అవార్డు

ప్రజాశక్తి-చీమకుర్తి

అవార్డు అందుకుంటున్న మద్దాలి మాధవరావు

అభయ కళారాధన అధ్యక్షుడు మద్దాలి మాధవరావుకు హైదరాబాద్-2024 పురస్కారం అందజేశారు. ఆయన గత పాతికేళ్లుగా వివిధ రంగాలలో చేసిన సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా అవార్డును అందజేశారు. ఆదివారం హైదరాబాదులోని తెలంగాణ సారస్వత పరిషత్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎల్‌సిఈఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పురస్కారం అందజేశారు. సందర్భంగా మాధవరావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు సురేష్‌బాబు, లిటిల్ ఛాన్స్ అధ్యక్షుడు బుజ్జేశ్వరరావు, ఎంహెచ్‌ఆర్‌ఓ స్టేట్ ఆర్గనైజర్ రామచంద్ర, జూటూరి కృష్ణమూర్తి, టి నాగరాజు, డాక్టర్ షైనీ, జోగి మంగమ్మ, టి వెంకటరమణ పాల్గొన్నారు.

ఎంత సంపాదించినా కూటికే..

ప్రజాశక్తి-వేటపాలెం

ఎంత సంపాదించినా కూటి కోసమే.. ఎంతటి వారైనా కాటికే అని బత్తుల బ్రహ్మారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలోని రోటరీ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన ప్రోబస్ క్లబ్ సమావేశంలో ఆయన 'వేమన జీవిత చరిత్ర' అనే అంశంపై ప్రసంగించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఓరా మస్తాన్‌రావు సేవా తత్పరతను గురించి వేటపాలెం డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ ఏఏఎన్ వీరభద్రాచారి వివరించారు. తదుపరి ప్రతినిధులు ఒర మస్తాన్‌రావును, వక్త బత్తుల బ్రహ్మారెడ్డిని సత్కరించారు. అనంతరం స్థానిక బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కళాశాల విద్యార్థిని రాష్ట్రస్థాయిలో సీనియర్ ఇంటర్లో నాలుగో ర్యాంకు సాధించిన తుమ్మలపెంట ప్రవల్లికను నూతన వస్త్రాలు, దుశ్శాలువతో సత్కరించారు. క్లబ్ అధ్యక్షులు ఆవుల పున్నయ్య, కోశాధికారి బీరక సుబ్రహ్మణ్యం, మాజీ అధ్యక్షులు వలేటి సుబ్బారావు, అన్నదాత గొల్లపూడి సీతారాం, ప్రజా గాయకుడు షరీఫ్, కొసనం నాగమాంబ పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన 100 రజక కుటుంబాలు

ప్రజాశక్తి-గిద్దలూరు

గిద్దలూరు పట్టణంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో గిద్దలూరు రజక సంఘానికి చెందిన సుమారు 100 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా వారికీ టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో అశోక్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీలో చేరిన రజక సంఘం నాయకులు నరసాపురం లక్ష్మీరంగయ్య, చలిజాముల ఖాదరయ్య, తిమ్మనపల్లె గురువయ్య, తురిమెళ్ల సురేష్, కొమరోలు శ్రీనివాసులు, మోక్షగుండం అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ గెలిచే మొదటి స్థానం చీరాల: కరణం వెంకటేష్

మీడియాతో మాట్లాడుతున్న కరణం వెంకటేష్

ప్రజాశక్తి-చీరాల

రాష్ట్రవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిన చీరాల నియోజకవర్గంలో వైసిపి పాగా వేస్తుందని వైసిపి చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ అన్నారు. ఆదివారం రామకృష్ణాపురంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వైసీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టోలో పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పథకాలు రూపొందించినట్లు తెలిపారు. గత మేనిఫెస్టోను 90 శాతం అమలు చేసినట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు మేనిఫెస్టోలో సమాన ప్రాధాన్యత కల్పించారని అన్నారు. అమ్మఒడి, పెన్షన్లు, రైతు భరోసా, చేదోడు తదితర పథకాలకు నిధులను పెంచినట్లు తెలిపారు. అలాగే యువతకు ఉపాధి అవకాశాలపైనా ప్రత్యేక ఫోకస్ పెట్టారన్నారు. కాబట్టి నియోజవర్గ ప్రజలు అందరూ వైసిపికి మద్దతు తెలిపి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వెంకటేష్ కోరారు. ఆయన వెంట పట్టణ అధ్యక్షులు గుంటూరు మాధవరావు తదితరులు ఉన్నారు.

వాటర్ ఫిల్టర్ బహూకరణ

ప్రజాశక్తి-చీరాల

చీరాల గ్రంథాలయ శాఖలో ఉన్న పుస్తకాలను వినియోగించుకొని సౌత్ సెంట్రల్ జోన్లో ఉద్యోగం సంపాదించిన మోహన్‌రెడ్డి అనే యువకుడు ఆ గ్రంథాలయానికి వాటర్ ఫిల్టర్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా గ్రంథ పాలకురాలు మాట్లాడుతూ చీరాల గ్రంథాలయ శాఖలోని పుస్తకాలు వినియోగించుకొని మంచి ఉద్యోగాన్ని సంపాదించి, వేసవిలో గ్రంథాలయంలోని విద్యార్థుల కోసం వాటర్ ఫిల్టర్‌ను అందించిన మోహన్‌రెడ్డికి ఆమె ధన్యవాదాలు తెలియజేశారు.

CHANGE OF NAME

I KODAVANDLA VENKATESH S/o KONDALA RAYUDU (new name) resident of H.NO:5-108 BC colony Thativaripalem village, PIN Code -523261Bollapalli post, Marturu mandal, Bapatla Dist, A.P. change my name from GANGAVARAPU VENKA TESWARLU S/O NAGA BUSHANI (old name) to KODAVANDLA VENKATESH S/O KONDALA RAYUDU (new name) Hence for the i am belong called KODA-VANDLA VENKATESH S/O KON-DALARAYUDU, for all purposes.

CHANGE OF NAME

I GANNAVARAPU DRAK-SHAYAMMA (new name) resident of Dharmavaram village, PIN Code -523260 Darmavaram post, Addanki mandal, Bapatla Dist, A.P. change my name from GANNAVARAPU DRISHIYYAMMA (old name) to GANNAVARAPU DRAK-SHAYAMMA (new name)Hence for the i am belong called GANNAVARAPU DRAK-SHAYAMMA , for all purposes.

CHANGE OF NAME

I, **THUMMALA VISWA SANTI PRASAD** (Old Name), S/O **Ramalinga Rddy** Resident of H.No.34-64-894 samatha nagar 2nd line, Ongole, Prakasam District, PIN- 523002, Andhra Pradesh, INDIA, I have changed my name to **THUMMALA VISWA SANTHI PRASAD** (New Name) S/o **Ramalinga Rddy** Hence forth i will be known as **THUMMALA VISWA SANTHI PRASAD** (New Name). This is for all records.

మహారాజశ్రీ ఒంగోలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No : 1386/2022

తన్నీరు శివప్రసాదరావు ...వాది

వర్సెస్

పోకల రోజా రమణి ...ప్రతివాది

నోటీసు

To

పోకల రోజారమణి
W/o శివ శంకర వరప్రసాదరావు,
డోర్ నెంబర్ 7-670/8,వాణికిరణ్ టవర్స్,
ఏ బ్లాక్,TF 2,ఐదవ లైను, గాంధీనగర్,
మంగమూరు రోడ్డు, ఒంగోలు.

పై నెంబర్ గల దావాలో ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను జారీ కాబడి ఉండలేదు కానా శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం తేదీ 03-05-2024న ఉదయం 10:30కు పై తెలిపిన కోర్టులో మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకునేది లేనియెడల మీపరోక్షమున తీర్మానించబడునని తెలియ జేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు

చుండూరి వెంకట్రావు
మోరుబోయిన కోటయ్య,
పసుపులేటి గోపాలరావు,
పేర్ల మల్లికార్జునరావు
అడ్వకేట్స్ జిల్లా కోర్టు ఎదురు, ఒంగోలు
సెల్ : 9440510269

నోటీస్

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.A No : 255/2022
In
E. A No: 26/2017
In
E.P No: 89/2015
In
O.S No: 29/2003

బిట్వీన్
వేముల లక్ష్మీ .... క్లైమ్ పిటిషనర్
మరియు
ఈమని అంకమ్మరావు మరియు ముగ్గురు
..... రెస్పాండెంట్లు / డి హెచ్ ఆర్ మరియు జెడిఆర్ 1 మరియు 2 మరియు ప్రపోజ్డ్ యల్ ఆర్ / 4
.....రెస్పాండెంట్

To

వేముల లక్ష్మి భర్త వెంకటరత్నం
R/o SRO ఆఫీస్ ఎదురు బజార్, మార్కాపురం
టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా,
మార్కాపురం (DMC) ప్రపోజ్డ్
యల్ ఆర్ /4వ రెస్పాండెంట్

పై నెంబరు పిటిషన్‌లో చనిపోయిన 2వ రెస్పాండెంట్ / జెడిఆర్ నెంబరు 1 అయిన మీ తండ్రి ఉప్పు బాలయ్య గారి కి నీవు కూడా కుమార్తె వై తద్వారా వారసురాలైనందున క్లైమ్ పిటిషనర్ మిమ్ములను సదరు పై నెంబరు పిటిషన్ లో మిమ్ము 4వ రెస్పాండెంట్ గా చూపి మిమ్ము కూడా చనిపోయిన 1వ జెడిఆర్‌కి లీగల్ రిప్రజంటేటీవుగా చేర్చమని దాఖలు చేసిన పిటిషన్ లో మీకు ఇందును గూర్చి కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ తీసుకొనక కాలయాపన చేయు చున్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా నోటీస్ జారీ చేయవలసినదిగా కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చి యున్నారు. ఇందు నిమిత్తమై నీకు ఏమైననూ అభ్యంతరములు ఉన్న యెడల తేది : 25-05-2024 ఉదయం 10.30ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, వకీల ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపువలెను. లేనిచో మీ పరోక్షము నందు విచారించి తీర్మానించబడును ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో //

అద్దంకి ఇట్లు
28-04-2024 **పి.రమేష్, అడ్వకేట్,**
అద్దంకి, బాపట్ల జిల్లా
Cell No : 9948788290

ప్రజాశక్తి 3
సోమవారం 29 ఏప్రిల్ 2024

ఎపి పేపరు మిల్లు

అక్రమ లాకౌట్ ఎత్తివేయాలి : సిఐటియు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

ఎపి పేపరు మిల్లు యాజమాన్యం విధించిన అక్రమ లాకౌట్‌ను ఎత్తివేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు డిమాండ్ చేశారు. పేపరు మిల్లులో పనిచేస్తున్న 2,800 మంది కార్మికులకు సంబంధించి 3 సంవత్సరాలుగా వేతన ఒప్పందాన్ని యాజమాన్యం అమలు చేయకపోవడం దుర్మార్గమైన చర్య అని తెలిపారు. తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఎప్రిల్ 2 నుంచి కార్మికులు పోరాటం చేస్తున్నా యాజమాన్యం పట్టించుకోలేదని తెలిపారు. ఎప్రిల్ 24న అక్రమంగా లాకౌట్ ప్రకటించడం సరైన పద్ధతి కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లేకుండా లాకౌట్ ప్రకటించడం చట్ట వ్యతిరేకమన్నారు. మిల్లులో పనిచేస్తున్న 11 యూనియన్లు యాజమాన్యానికి చట్ట ప్రకారం డిమాండ్ నోటీసులు ఇచ్చాయన్నారు. అయినప్పటికీ యాజమాన్యం ఎలాంటి చర్యలు జరపకపోవడంతో సమ్మె చేయాల్సిన పరిస్థితి అనివార్యమైనట్లు తెలిపారు. చట్టాలను ఉల్లంగించి లాకౌట్ ప్రకటించిన యాజమాన్యాన్ని అరెస్టు చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా పేపరు మిల్లు యాజమాన్యం మొండివైఖరి విడనాడి కార్మిక సంఘాల నాయకులతో చర్చలు జరిపి వేతన ఒప్పందాన్ని అమలు చేయాలన్నారు

మాట్లాడుతున్న గూడూరి ఎరిక్షన్‌బాబు

ఆర్య వైశ్యులకు అండగా ఉంటా

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఆర్యవైశ్యులకు అండగా ఉంటానని టిడిపి యర్రగొండపాలెం నియోజక వర్గ అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు తెలిపారు. స్థానిక ఆంజనేయస్వామి కల్యాణ మండపంలో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ గత మూడేళ్లుగా యర్రగొండపాలెం నియోజకవర్గంలోని ఆర్యవైశ్యుల కుటుంబ సభ్యులతో తనకు సన్నిహిత సంబంధాలు ఉండడం సంతోషంగా ఉందన్నారు. తనకు మద్దతుగా నిలుస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్యుల సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చీదెళ్ల నాగేశ్వరరావు, కొత్తమాసు సుబ్రమణ్యం, అనుమాలశెట్టి సుబ్బారావు, గోళ్ల సుబ్బారావు, ఆతుకూరి కృష్ణయ్య, కాకుమాను కృష్ణయ్య, గూడూరి ఎరిక్షన్‌బాబు కుమారుడు గూడూరి అజిత్, కుమార్తె డాక్టర్ గూడూరి చెల్సియా, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కొత్తపట్నం

ప్రచారం నిర్వహిస్తున్న నాగసత్యలత

పేదల సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేస్తున్నట్లు టిడిపి ఒంగోలు నియోజక వర్గ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ సతీమణి నాగ సత్యలత తెలిపారు. మండల కేంద్రమైన కొత్తపట్నంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగ సత్యలత మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే పింఛను రూ.4 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో దామచర్ల జనార్దన్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పట్టపు యోహాను, నాంచార్లు, వంగివరపు ఏసమ్మ ,పట్టపు అనిల్, నాగమణి, మాధవి, అనిషా లక్ష్మి, సంధ్య ,సుధా, కీర్తి, ఆత్మకూరి బ్రహ్మయ్య, మాజీ ఎంపిపి నరసమ్మ పాల్గొన్నారు.

ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని నిరసన

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి పట్టణంలోని పాతూరు, మంగలి మాన్యం ప్రజలకు సంబంధించిన హిందూ స్మశాన వాటికను ఆక్రమించు కునేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకొని, శ్మశాన వాటిక ఆక్రమణకు గురికాకుండా చూడాలని కోరుతూ ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ కనిగిరి పట్టణంలోని మంగలిమాన్యంలో సర్వే నెంబర్488లోని 70 సెంట్లు భూమిని 100 సంవత్సరాలకు పైగా నుంచి మంగలి, యాదవ, మత్తరాసి, సూర్య బలిజ, బలిజ, బోయ కులాలకు చెందిన ప్రజలు శ్మశాన వాటికగా వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. అయితే ఎస్‌కె. బాబుద్దీన్ అనే వ్యక్తి శ్మశాన వాటిక స్థలాన్ని తాను కొనుగోలు చేశానని ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శ్మశాన వాటిక ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ పీసీ. కేశవరావు, స్థానిక నాయకులు రామయ్య, ఈర్ల విజయ రామరాజు, నారాయణ, కొండలు,పి.వెంకటేశ్వర్లు కాశయ్య, ఈర్ల చిన్న గురవయ్య, శివయ్య , సిహెచ్. నరసింహులు, నాగరాజు, వై.బాలనారాయణ, రాజు,పుల్లయ్య, వై. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైసిపితోనే సంక్షేమ పాలన : దద్దాల

ప్రజాశక్తి -కనిగిరి

వైసిపితోనే సంక్షేమ పాలన సాధ్యమని వైసిపి కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు. స్థానిక కార్యాలయంలో వైసిపి మేనిఫెస్టో పై ఆదివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నారాయణ యాదవ్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంతోనే సంక్షేమ పాలన సాధ్యమని తెలిపారు. గతంలో ప్రకటించిన మేనిఫెస్టో నూటికి నూరు శాతం అమలు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం విడుదల చేసిన మేనిఫెస్టో కూడా అమలు చేయుటకు వీలున్న వరకే సిఎం జగన్ మోహన్ రెడ్డి ప్రకటించారని పేర్కొన్నారు. టిడిపి మాయ మాటలు నమ్మవద్దని వైసిపిని మళ్లీ గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, వాసవి సత్ర సముదాయాల చైర్మన్ దేవకి వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు సిరువ గోవర్ధన్ రెడ్డి, పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డికి మద్దతు

ప్రజాశక్తి -కనిగిరి

పదవి ఉన్నా లేకపోయినా తన కుటుంబాని కంటే కూడా ప్రజలకే ఎక్కువ సమయం కేటాయించి అనేక మంచి పనులు చేస్తున్న టిడిపి కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు శాలివాహన సంఘం నియోజకవర్గ నాయకులు తెలిపారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో నియోజకవర్గ స్థాయి శాలివాహన సంఘ ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించారు. యలవర్తి వెంకట్రావు, దగ్గుపాటి మహాలక్ష్మమ్మ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో శాలివాహన సంఘ నాయకులు మాట్లాడుతూ బీసీలకు అన్ని రకాలుగా వెన్నంటి ఉన్న టిడిపి తమ మద్దతు తెలుపుతున్నట్లు వారు తెలిపారు. అనంతరం డాక్టర్ ఉగ్రను శాలివాహన సంఘం నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో శాలివాహ సంఘం నాయకులు యలవర్తి బాల నారాయణ ,అద్దంకి సుబ్బారావు, యలవర్తి పూర్ణచంద్రరావు, ఆముదాల పల్లి గంగాధర్ , అద్దంకి నారాయణ, బీసీ సంఘాల నాయకులు పల్లా మాల కొండలరావు, వాసుదేవరావు పాల్గొన్నారు.

సిఎం జగన్ పర్యటన ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-శింగరాయకొండ

హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి సురేష్

ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈనెల 30న కొండపి నియోజక పరిధిలోని టంగుటూరు మండలంలో పర్యటిం చనున్నారు. ముఖ్యమంత్రి పర్యటను విజయవంతం చేసేందుకు వైసిపి కొండపి నియోజక వర్గ అభ్యర్థి, మంత్రి ఆదిమూలపు సురేష్ ఆదివారం టంగుటూరులో పర్యటించి పరిశీలించారు. జాతీయ రహదారి పక్కనే ఉన్న జూపో బేకరీ సమీపంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి దిగేందుకు హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. ఆర్‌అండ్‌బి అధికారులు మాట్లాడారు. అనంతరం సిఐ దాచేపల్లి రంగనాథ్, భక్తవత్సలరెడ్డితో కలిసి టంగుటూరు సెంటర్‌లో జగన్మోహన్‌రెడ్డి సభ నిర్వహించే పదేశాన్ని పరిశీలించారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్ దిగిన తర్వాత అక్కడ నుంచి టంగుటూరు వెళ్లే మార్గాన్ని పరిశీలించారు. సభ ఏర్పాట్లు ఆదిమూలపు సురేష్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ మండల కన్వీనర్ చింతపల్లి హరిబాబు పాల్గొన్నారు.

పాపిరెడ్డి సాహిత్యం ఆదర్శం : పొన్నూరి

ప్రజాశక్తి -కనిగిరి

పిడుగు పాపిరెడ్డి సాహితీ సేవలు అనన్య సామాన్యమని ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు పొన్నూరు వేకంట శ్రీనివాసులు తెలిపారు. కనిగిరి పట్టణంలో ఐ కిడ్స్ పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక నాయకులు ప్రముఖ కవి షేక్ గయాస్ భాషా అధ్యక్షతన పాపిరెడ్డి సంతాప సభ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నూరు మాట్లాడుతూ ప్రతి మనిషి విషయంలో చోటు చేసుకున్న సంఘటనలను పాపిరెడ్డి తన కథల రూపంలో ప్రజలకు తెలియజేశారని తెలిపారు. పాపిరెడ్డి కుమారుడు డాక్టర్ నరేంద్ర మాట్లాడుతూ తమ తండ్రి పేరుతో ప్రతి యేటా అవార్డును ఇవ్వడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పలువురు కవులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి కొండ్రెడ్డి వెంకటేశ్వర రెడ్డి. పాలూరి శివప్రసాద్ ,పొదిలి ఎంఇఒ, ప్రముఖ కవి శ్రీనివాసరెడ్డి, పిసిపల్లి ఎంఇఒ శ్రీనివాసచారి ,గ్రంథపాలకుడు అహ్మద్ షరీఫ్, విశ్రాంత ఉద్యోగుల యూనియన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పెద్దిరెడ్డి, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు మీగడ వెంకటేశ్వర్ రెడ్డి, వి మాలకొండ రెడ్డి, శివ నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

యువకుడు దారుణ హత్య

ప్రజాశక్తి-దర్శి

ఆస్తి తగాదాల నేపథ్యంలో ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. ఈ ఘటన మండల పరిధిలోని రాజంపల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ సుమన్ కథనం ప్రకారం... మోటా రాజా వెంకటేశ్వర్లు (23) స్వగ్రామం తాడివారిపల్లి మండలం పోతలపాడు. వారి సమీప బంధువులు మోటా చందు, ప్రభాకర్, దేవరకొండ వెంకటేశ్వర్లు, దేవరకొండ రామారావు మధ్య కొంత కాలంగా ఆస్తి తగాదాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆస్తి పంపకాల కోసం రాజంపల్లి వచ్చారు. ఈ క్రమంలో చికెన్ కొట్టు వద్ద మాటామాటా పెరిగింది. దీంతో రాజా వెంకటేశ్వర్లును హత్య చేశారు. సిఐ షమీముల్లా ఘటనా స్థలాన్ని పరిశీలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ మద్యం దుకాణంలో చోరీ

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

గుర్తుతెలియని వ్యక్తులు ప్రభుత్వ మద్యం దుకాణం గోడకు కన్నం వేసి మద్యం బాటిళ్లు, నగదు అపహరించారు. ఈ ఘటన మండల పరిధిలోని రాయవరం గ్రామ సమీపంలోని రైల్వే గేట్ వద్ద శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. మార్కాపురం రూరల్ పోలీసుల కథనం ప్రకారం... ప్రభుత్వ మద్యం దుకాణంలో పనిచేస్తున్న సిబ్బంది రోజులాగే శనివారం రాత్రి దుకాణానికి తాళం వేసి ఇంటికి వెళ్లారు. దుకాణం తెరిసేందుకు ఆదివారం ఉదయం వచ్చారు. దుకాణం గోడకు రంధ్రం చేసి ఉండటాన్ని గుర్తించారు. షాపులోని సామాన్లు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. చోరీ జరిగినట్లుగా గుర్తించి పోలీసుకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న మార్కాపురం రూరల్ ఎస్‌ఐ వెంకటేశ్వర నాయక్ తన సిబ్బందితో వచ్చి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. 15 మద్యం బాటిళ్లు, రూ.2100 నగదు అపహరణకు గురైనట్లు మద్యం దుకాణంలో పనిచేస్తున్న సిబ్బంది తెలిపారు. మద్యం దుకాణం సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వెంకటేశ్వర నాయక్ తెలిపారు.

బహుమతులు అందజేస్తున్న డాక్టర్ గీతారాణి

బహుమతులు అందజేత

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలోని స్మార్ట్ జెన్ గ్లోబల్ స్కూల్ నిర్వహించిన స్కాలర్ షిప్ టెస్టు ఆదివారం విజయవంతంగా ముగిసినట్లు స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.గీతా రాణి తెలిపారు. మూడు, నాలుగు, ఐదు, ఆరు, ఏడు మరియు పదవ తరగతి విద్యార్థులకు ఈ పరీక్ష నిర్వహించినట్లు ఆమె తెలిపారు. 10వ తరగతిలో జి.రాజేశ్వరి ప్రథమ బహుమతిగా ల్యాప్‌టాప్, ఎ.భానుశ్రీ ద్వితీయ బహుమతిగా ట్యాబ్, సిహెచ్.అమృత తృతీయ బహుమతిగా స్మార్ట్ వ్యాచ్‌ను గెలుపొందినట్లు ఆమె తెలిపారు. పరీక్ష విజయవంతం చేసిన విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులకు స్కూల్ చైర్మన్ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.గీతాగిరాణి, పి.శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లలిత పాల్గొన్నారు.

ఉచితవైద్యశిబిరం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

హైదరాబాదుకు చెందిన స్టార్ ఫౌండేషన్ సహకారంతో మండల పరిధిలోని ఉప్పుగుండూరులో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా 200 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు ఎన్.లతారెడ్డి, స్వాతి, దుర్గాప్రసాదు, వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమరం

మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి అన్వర్

ఎన్డీఎ కూటమిని ఓడించాలి

ప్రజాశక్తి - మార్కాపురం

లౌకికవాదానికి ప్రమాదకరంగా మారిన ఎన్‌డిఎ కూటమిని వచ్చే ఎన్నికల్లో ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి కోరారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో ఇండియా వేదిక సమావేశం ఆదివారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి సయ్యద్ జావిద్ అన్వర్‌ను పరిచయం చేశారు. సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డి సోమయ్య, మండల కార్యదర్శి గుమ్మ బాల నాగయ్య, డీకేఎం రఫీ, జవాజి రాజు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో అంజిబాబు

వైసిపి, టిడిపి మాటలు నమ్మొద్దు

ప్రజాశక్తి - బాపట్ల

వైసిపి, టిడిపి మాయమాటలు నమ్మి మోసపోవద్దని కాంగ్రెస్ ఎంఎల్ఎ అభ్యర్థి గంటా అంజిబాబు అన్నారు. పట్టణంలోని ప్యాడిసన్ పేటలో ఆయన ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి, చంద్రబాబు మోడీతో చేతులు కలిపి రాష్ట్ర ప్రగతికి తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేవరాజ్, చింతా బాబు రావు, బక్కా రోశయ్య, దండు రేణుక, గంటా నవీన్ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు

కూటమితోనే రాష్ట్ర భవిష్యత్తు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ఓటు ఆయుధంతో రాష్ట్ర ప్రజలంతా జగన్ దోపిడీకి అడ్డుకట్ట వేయాలని టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఏలూరి సాంబశివరావు కోరారు. డేగరముడిలో ఆదివారం ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. జగన్ ప్రభుత్వం యథేచ్ఛగా విధ్వంసాలు, దోపిడీలకు పాల్పడుతోందని ఆరోపించారు. రాష్ట్ర భవిషత్తు కోసం టిడిపి కూటమిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.

ఓటర్లకు అభివాదం చేస్తున్న అశోక్ బాబు

వైసిపి విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - వేమూరు

వైసిపి అభ్యర్థి వరికూటి అశోక్ బాబు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. చుండూరు మండలంలో ఇంటింటికి తిరిగి వైసిపి మేనిఫెస్టో వివరించారు. సంక్షేమ పాలన కొనసాగటానికి మరోసారి జగన్మోహన్‌రెడ్డిని సిఎంగా గెలిపించుకోవాల్సి ఉందన్నారు. ఎంఎల్‌ఎగా తనను, బాపట్ల ఎంపిగా నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు. కారుమూరు వెంకటరెడ్డి, అప్పిరెడ్డి పాల్గొన్నారు.

సూపర్‌సిక్స్ పేదలకు వరం : గొట్టిపాటి

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని కొంగపాడు గ్రామంలో టిడిపి కూటమి ఉమ్మడి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ ఇంటింటా ఎన్నికల ప్రచారం ఆదివారం చేశారు. టిడిపి సూపర్ సిక్స్ పథకాలు వివరించారు. ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. టిడిపి అధికారంలోకి పథకాల ద్వారా కలిగే మేలును వివరించారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో ఓటు వేసి ఎంఎల్ఎగా తనను, ఎంపీగా తేనేటి కృష్ణ ప్రసాద్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. జగన్‌రెడ్డి దళితులు తన మేనమామలని చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చాక దళితులపైనే కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. కరోనా సమయంలో మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ను మానసికంగా వేధించి చంపారని అన్నారు. కడపలో డాక్టర్ అచ్చెన్నను కులం పేరుతో వేధించి హతమార్చారని

ఎన్నికల ప్రచారంలో ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

అన్నారు. చీరాలలో మాస్క్ పెట్టుకోనందుకు కిరణ్‌ను పోలీసులు కొట్టి చంపారని అన్నారు. విదేశీ విద్య, ఎన్టీఆర్ స్టడీ సర్కిల్స్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ వంటి 27 పథకాలను రద్దు చేసి దళితులు విద్యా పరంగా ఎదగకుండా అడ్డుకున్నారని అన్నారు. ఎస్‌సి సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారని అన్నారు. అందరికీ అమలు చేసే పథకాలనే ఆయా కార్పొరేషన్ల ద్వారా అమలు చేసినట్లుగా చూపించారని అన్నారు. దానిని సదరు కులానికి జరిగిన ప్రత్యేక లబ్ధిగా చూపించడం జగన్ మార్కు మోసం చేశారని అన్నారు. గోరంత చేసి కొండత చెప్పుకోవడమే జగన్ తీరని అన్నారు. జర్నలిస్టులకు కుచ్చు టోపీ పెట్టేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. 60 శాతం ప్రభుత్వ వ్యయంతో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు 'శ్రీకారం' చుట్టామని గొప్పగా చెప్పారని అన్నారు. గతంలో జర్నలిస్టుల సంక్షేమానికి అన్ని విధాల టిడిపి అండగా నిలిచిందని అన్నారు. పిల్లల చదువుల్లో రాయితీ, ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలు కట్టించినట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నేతలు, కార్యకర్తలు, గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం టిడిపిని బలపరచండి

కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి ఏలూరి సాంబశివరావు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరు వైసీపీని వీడి టిడిపిలో చేరాలని టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఏలూరి సాంబశివరావు అన్నారు. ఇసుకదర్శిలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థలను వైసిపి ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో నిర్వీర్యమై పోయాయని పేర్కొన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులను ప్రభుత్వం ఉత్సవ విగ్రహాలుగా మార్చి నిధులను విడుదల చేయకుండా చిన్న చూపు చూసిందని ఆరోపించారు. గత ఎన్నికల్లో మాయ మాటలు చెప్పి రాజధాని రైతులను నమ్మించి చివరికి రాజధాని లేని రాష్ట్రం చేశారని అన్నారు. చివరి దశకొచ్చిన పోలవరం ప్రాజెక్ట్ పనుల్లో కనీసం 20శాతం పనులు పూర్తి చేయాలేక చేతులు ఎత్తేసిన ఘనత సిఎం జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. ప్రాజెక్టుల్లో నీళ్లు పుష్కలంగా ఉన్నప్పటికీ పంట పొలాలకు నీళ్లు ఇవ్వకుండా రైతులను నిండా ముంచారని అన్నారు. మట్టి, ఇసుక, నాణ్యత లేని మద్యం అమ్ము

ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావుకు వృద్ధుల ఆశీర్వాదం

కోవడం కోసం సిఎం వైఎస్ జగన్ అధికారాన్ని దుర్వినియోగం చేశాడని ఆరోపించారు. అరాచక పాలన వదిలించుకునేందుకు ముందుకు రావాలని కోరారు. యద్దనపూడి వైసీపీకి చెందిన జడ్పీటిసి చుండి లక్ష్మి నారాయణమ్మ తన అనుచరులతో ఏలూరి సమక్షంలో టిడిపిలో చేరారు. గన్నవరం, కోనంకి, మార్టూరు కిషోర్ కాలానికి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు కుటుంబాలతో సహా టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికి టిడిపి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

సుభిక్ష పాలన టిడిపితోనే సాధ్యం

ప్రజాశక్తి - బాపట్ల

రాష్ట్రంలో సుభిక్ష పాలకు టిడిపి తిరిగి శ్రీకారం చుడుతుందని టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి వేగేనన నరేంద్ర వర్మ అన్నారు. పట్టణంలో13, 17, 18, 19వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంపద సృష్టించే ముందు చూపున్న నాయకుడు చంద్రబాబు రాష్ట్ర పురోగతికి పాటుపడతారని అన్నారు. టిడిపికి ఓటు వేయాలని కోరారు. బాపట్లను అభివృద్ధి పదంలో నడిపిస్తానని అన్నారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి నామన శివన్నారాయణ, బాపట్ల ఎంపీ అభ్యర్థి తేన్నేటి

పట్టణంలో ఎన్నికల ప్రచారంలో నరేంద్ర వర్మ

కృష్ణ ప్రసాద్ కుమార్తె తేన్నేటి రష్మీ పాల్గొన్నారు.

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించండి

ప్రజాశక్తి - రేపల్లె

కాంగ్రెస్ బూత్ లెవెల్ కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. కాంగ్రెస్ ఎంఎల్ఎ అభ్యర్థి మోపిదేవి శ్రీనివాసరావు మాట్లాడారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మతతత్వ పార్టీని ఓడించాలని కోరారు. బిజెపి వ్యతిరేక భావసారూప్య పార్టీలన్నీ ఒకే వేదికపైకి వచ్చినట్లు తెలిపారు. దేశ సమగ్రత, సమైక్యతకు విఘాతం బిజెపిని ఓడించి ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఎం కార్యదర్శి సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ సెక్యులర్ భావాలు కలిగిన కాంగ్రెస్ గెలుపు అవశ్యకతను వివరించారు. దేశానికి ప్రమాదకరమైన బీజేపీని ఓడించాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి మోపిదేవి శ్రీనివాసరావు, ఎంపి అభ్యర్థి జెడి శీలంను గెలిపించాలని కోరారు.

సమావేశంలో కాంగ్రెస్ అభ్యర్థి మోపిదేవి శ్రీనివాసరావు

సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేసన రామకోటేశ్వరరావు, కె నాగబాబు, ఎ నారాయణ, దేవసహాయం, జగదీష్, జె రామయ్య, నారాయణమూర్తి, సిపిఎం నాయకులు వై కిషోర్, కె ఆశీర్వాదం, కెవి లక్ష్మణరావు పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కోన రఘుపతి

ప్రజల ఆశలకు అనుగుణంగా మేనిఫెస్టో

ప్రజాశక్తి - బాపట్ల

జగన్మోహన్‌రెడ్డిపై ప్రజలు పెట్టుకున్న ఆశలకు అనుగుణంగా మేనిఫెస్టో రూపకల్పన చేశారని వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి కోన రఘుపతి అన్నారు. తన ఛాంబర్‌లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నవరత్నాలు కొనసాగింపుతోపాటు ప్రకటించిన హామీలను వైసిపి ప్రభుత్వం మేనిఫెస్టోని భవద్గీత, బైబిల్, ఖురాన్ లాగా భావించిందని అన్నారు. కార్యక్రమంలో నల్లమోతు రూతురాణి, చేజర్ల నారాయణరెడ్డి, పట్టణ కన్వీనర్ కాగిత సుధీర్ బాబు, కోకి రాఘవరెడ్డి, రాజశేఖర్, జోగి రాజా, మాజీ ఎఎంసి చైర్మన్ గవిని కృష్ణమూర్తి, పీట వెంకటేశ్వర్లు, కొట్రా కొండలు, స్టాన్లీ, అమ్మేశ్వరరావు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో హరి కుమారి

టిడిపిని గెలిపిస్తేనే అభివృద్ధి

ప్రజాశక్తి - బాపట్ల

రాష్ట్రంలో చంద్రబాబును బాపట్లలో నరేంద్ర వర్మను గెలిపించాలని కోరుతూ నరేంద్ర వర్మ రాజు సతీమణి హరి కుమారి పిట్టలవానిపాలెం మండలం భవనంవారి పాలెంలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటు నరేంద్రవర్మ రూపొందించిన స్థానిక మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఎంఎల్‌ఎగా వేగేశన నరేంద్ర వర్మ, బాపట్ల ఎంపిగా టి కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నరేంద్ర వర్మ కుమారుడు రాకేష్ వర్మ, మోదుగుల శంకరరెడ్డి పాల్గొన్నారు.

వైసీపీని గెలిపించాలని ప్రచారం

ప్రజాశక్తి - పొదిలి

వైసీపీని గెలిపించి జగన్మోహన్‌రెడ్డిని మరోసారి సిఎంగా చూడాలని వైసిపి మహిళలు ఆదివారం ప్రచారం నిర్వహించారు. పట్టణంలో ఎన్నికల ప్రచారం చేశారు. అన్నా రాంబాబు కూతురు సౌజన్య, కోడలు అన్నా అనూష, వైసిపి రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి సతీమణి డాక్టర్ ప్రత్యూష, వైసిపి అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి సతీమణి జ్యోతిరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

సార్వత్రిక సమరం

విశ్వబ్రాహ్మణులకు అండగా ఉంటాం

వైసిపి దర్శి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-దర్శి

వైసిపి విశ్వబ్రాహ్మణులకు అండగా ఉంటుందని వైసిపి దర్శి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. పొదిలి రోడ్డులోని శ్రీవెంకటేశ్వర కల్యాణ మండపంలో విశ్వబ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బూచేపల్లి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల సంక్షేమం కోసం వైసిపి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. చేయూత పథకం ద్వారా ఆదుకున్నట్లు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించినట్లు తెలిపారు. అనంతరం బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డి, బూచేపల్లి నందినిని ఘనంగా సత్కరించారు. అనంతరం మేనిఫెస్టో విడుదలపై విలేకరుల సమావేశంలో శివప్రసాద్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైస్ ఎంపిపిలు సోము దుర్గారెడ్డి, కొరివి

దర్శిలో మాట్లాడుతున్న బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి

ముసలయ్య, ఎఎంసి చైర్మన్ బుజ్జి, సద్ది పుల్లారెడ్డి, ఎర్రగుండ్ల వెంకయ్య, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

నవర్నతాలు పథకంలో పేదల అభివృద్ధి

దొనకొండ : వైసిపి ప్రభుత్వం అమలు చేసిన నవరత్నాలు పథకంతో పేదలందరూ అభివృద్ధి చెందారని, ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయని వైసిపి దర్శి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని సంగాపురం, వీరేపల్లి, మంగినపూడి గ్రామాలలో

దొనకొండలో ప్రచారం నిర్వహిస్తున్న బూచేపల్లి

మన ఊరికి-మన శివన్న కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బూచేపల్లి ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలు అమలు కావాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేయాలన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉషా, మురళి, వైసిపి మండల మాజీ అధ్యక్షుడు కాకర్ల కష్ణారెడ్డి, మాజీ జడ్‌పిటిసిలు శ్రీకాంత్‌రెడ్డి, యాకోబు, నాయకులు ఆంజనేయరెడ్డి, వి.చెన్నయ్య పాల్గొన్నారు.

వైసిపిని తరిమి కొట్టాలి : స్వామి

ప్రజాశక్తి-శింగరాయకొండ

రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న వైసిపిని తరిమి కొట్టాలని టిడిపి కొండపి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి కోరారు. జరుగుమల్లి మండల పరిధిలోని పచ్చవ వర్థినేనివారి పాలెం, ఎన్ఎన్ కండ్రిక, కొత్తపాలెం గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వామి మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో గ్రామాల్లో ఎలాంటి అభివద్ధి పనులు చేశారో ప్రజలకు చెప్పాలన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలోనే సిమెంట్ రోడ్లు, తాగునీటి సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో పోకూరి రవీంద్రబాబు, పోటు పెదబాబు, విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

కొండపి : కొండపికి చెందిన 10 కుటుంబాల

టిడిపిలో చేరిన వారితో ఎమ్మెల్యే స్వామి

వారు టిడిపి కొండపి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలాశ్రీ బాలవీరాంజనేయ స్వామి సమక్షంలో టిడడిపిలో చేరారు. టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెంలోని ఎమ్మెల్యే స్వామి నివాసంలో ఆదివారం వారు పార్టీలో చేరారు. ఎమ్మెల్యే స్వామి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపిలో చేరిన వారిలో రాజవరపు సుబ్బయ్య, ఆవుల శ్రీను, వరిగ శ్రీదేవి ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆ రెండు పార్టీలూ బిజెపి వైపే

ప్రజలు ఇండియా వేదికకు అండగా నిలవాలి

కాంగ్రెస్ పార్టీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి ఈదా సుధాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-శింగరాయకొండ

రాష్ట్రంలోని టిడిపి, వైసిపి బిజెపికి అనుకూలంగా ఉంటాయని, ప్రజలు ఆలోచించి రానున్న ఎన్నికల్లో ఇండియా వేదికకు అండగా నివాలని, కాంగ్రెస్ పార్టీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి ఈదా సుధాకర్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ కొండపి నియోజక వర్గ ఎమ్మెల్యే పసుమర్తి సుధాకర్‌రావు కోరారు. టంగుటూరులో ఇండియా వేదిక సభ్యులు ఆదివారం సమావేశం నిర్వహించారు. అనంతరం సుధాకర్‌రెడ్డి, సుధాకరరావు విలేకర్లతో మాట్లాడారు. జగన్మోహన్‌రెడ్డి, చంద్రబాబు నాయుడు ఎవరూ అధికారంలోకి వచ్చినా నరేంద్ర మోడీకి అండగా ఉంటారని తెలిపారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇందిరమ్మ రాజ్యం వస్తుందన్నారు. భారత రాజ్యాంగాన్ని నాశనం చేసే విధంగా నరేంద్ర మోడీ, అమిత్‌షా కుట్ర

అభివాదం తెలుపున్న నాయకులు

పన్నుతున్నట్లు తెలిపారు. వలస దారులను నమ్మి ఓట్లు వేయవద్దని కోరారు. ఢిల్లీలో రైతుల ధర్నా సందర్భంగా హామీలు ఇచ్చి మోసం చేసిన నరేంద్ర మోడీని తరిమి కొట్టాలన్నారు. రాష్ట్రం అభివద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కెజి.మస్తాన్, వి.మోజెస్, టంగుటూరి రాము, అంబటి వందనం, సిపిఐ నాయకులు కె.వీరారెడ్డి, బాలకోటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్‌కె.రసూల్, బొడ్డు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వారితో దామచర్ల సత్య

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-పొన్నలూరు

పొనలూరు గ్రామానికి చెందిన పలువురు టిడిపిలో చేరారు. తూర్పు నాయుడుపాలెంలోని దామచర్ల సత్య క్యాంప్ కార్యాలయంలో ఆదివారం వారు పార్టీలో చేరారు. దామచర్ల సత్య వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దామచర్ల సత్య మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి ఒంగోలు ఎంపీగా మాగుంట శ్రీనివాసరెడ్డిని, కొండపి ఎమ్మెల్యేగా డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, నాయకులు మండవ ప్రసాద్, కర్ణా కోటిరెడ్డి, గుమ్మళ్ల వెంకట్రావు, రాష్ట్ర రైతు కార్యదర్శి రాఘవరెడ్డి, పల్లపోతు కోటేశ్వరరావు, వల్లపోతు మాధవ పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న మాగుంట శ్రీనివాసులు రెడ్డి

ఆదరిస్తే అభివృద్ధి చేస్తాం : మాగుంట

ప్రజాశక్తి-సిఎస్‌పురం

సార్వత్రిక ఎన్నికల్లో తమను ఆదరిస్తే కనిగిరి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తామని టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, టిడిపి కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. సిఎస్‌పురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే వెలిగొండ జలాలను తీసుకొచ్చి కనిరిగి ప్రాంతంలో వలసలను నివారణకు కృషి చేస్తామని తెలిపారు. పరిశ్రమలు తీసుకవచ్చి యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు. నిమ్జ్, ట్రిపుల్ ఐటి, రైల్వేలైన్ లాంటి అభివద్ధి పనులతో నియోజకవర్గాన్ని అభివద్ధి చేస్తామన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారం చేపట్టిన వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసినట్లు తెలిపారు. నిత్యాసర వస్తువుల ధరలు విఫరీతంగా పెరగడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. పెరిగిన విద్యుత్ ఛార్జీలతో ప్రజలు అల్లాడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు బి.వెంగయ్య, కార్యదర్శి మన్నేపల్లి శ్రీనువాసులు, నాయకులు బొబ్బురి రమేష్, ఎన్.చిన్నమాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

'దర్శి' అభివృద్ధే ధ్యేయం : గొట్టిపాటి

దర్శి : దర్శి నియోజక వర్గ అభివృద్ధే తన ధ్యేయమని టిడిపి కూటమి దర్శి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. మండల పరిధిలోని జముకులదిన్నె, లక్ష్మీపురం, కొత్తపల్లి, కొర్లమడుగు, కష్ణాపురం, చిన్నఉయ్యాల వాడా, రాజంపల్లి, పెద్ద ఉయ్యాలవాడ లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ గ్రామాలలో సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కరించేందుకు కృ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్ర మంలో నాయకులు గొర్రె సుబ్బారెడ్డి, మాగం సుబ్బారావు, అంజయ్య, మాజీ ఎంపిపి ఫణిదపు వెంకటరామయ్య, వజ్జాశ్రీనివాసరావు, వజ్జా రాయణమ్మ, కష్ణ, నాదెండ్ల అంజయ్య, రావి సుబ్బారావు, పోతిరెడ్డి అంజిరెడ్డి తెలిపారు.

టిడిపిలో చేరిక

సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులను

ప్రచారం నిర్వహిస్తున్న గొట్టిపాటి లక్ష్మి

గెలిపించాలని టిడిపి దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గోరంట్ల రవికుమార్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు కోరారు. గొట్టిపాటి నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతి పాలైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన వారు టిడిపిలో చేరారు. లలిత సాగర్, కడియాల వెంకటేశ్వర్లు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ప్రజలకు అండగా ఉంటా : బాలినేని

ప్రజాశక్తి-కొత్తపట్నం

తనను ఆదరిస్తే ప్రజలకు అండగా ఉంటామని వైసిపి ఒంగోలు ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ఆలూరు గ్రామంలో మన ఒంగోలు- మన వాసన్న కార్యక్రమం, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలినేని ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అభివద్ధి పనులు గురించి ప్రజలకు వివరించారు. తనకు మరో అవకాశం కల్పిస్తే మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. ముఖ్యమంత్రి అమలులోకి తెచ్చిన వాలంటీర్ వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిచినట్లు తెలిపారు.

ప్రచారంలో ఎమ్మెల్యే బాలినేని

ఎన్నో అడ్డంకులు ఎదురైనా టిడిపి నేతలు కుట్రలు పన్నినా నగరంలో 25వేల ఇళ్ల పట్టాలు మంజూరు చేసినట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఇళ్ల పట్టాలు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఇల్లుకట్టిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గాదెపాలెం, గుండమాల, మోటు మాల, పాదర్తి ,పిన్నివారిపాలెంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లంకపోతు అంజిరెడ్డి , జడ్‌పిటిసి సైకం లక్ష్మీ శారద , సర్పంచులు మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపితోనే సామాజిక భద్రత

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

టిడిపి పాలనలోనే మహిళలకు ఉపాధి, సామాజిక భద్రత సాధ్యమని టిడిపి యర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు కుమారుడు గూడూరి అజిత్, కుమార్తె డాక్టర్ గూడూరి చెల్సియా అన్నారు. ఆదివారం వారు టిడిపి నాయకులతో కలిసి యర్రగొండపాలెం పట్టణంలోని పలు వీధులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలసలు ఆపేందుకు అవసరమైన పరిశ్రమలను ఈ ప్రాంతానికి తీసుకొచ్చే బాధ్యత టిడిపిదని అన్నారు. స్వయం ఉపాధి కేంద్రాలు ఏర్పాటు చేయడమే కాకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. సూపర్ సిక్స్, మినీ మ్యానిఫెస్టోలోని పథకాలను వివరించి జరుగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తన తండ్రి గూడూరి ఎరిక్షన్‌బాబును, ఎంపీగా మాగుంట శ్రీనివాసులురెడ్డిని గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, నాయకులు షేక్ రఫి, కొత్తమాసు క్రిష్టయ్య, షేక్ మస్తాన్‌వలి, దొంతా వెంకట్రావు గౌడ్, కంచర్ల పూల సుబ్బయ్య, విజయ్, కె భాస్కర్, యూసఫ్, ఒర్సు వెంకటేశ్వర్లు, వేగినాటి శ్రీను, ముత్తులూరి మల్లికార్జునచారి, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎరిక్షన్‌బాబు కుమారుడు, కుమార్తె

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-వేటపాలెం

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా పోలీస్ అబ్జర్వర్ కెప్టెన్ ఎంకె అయ్యప్ప ఆదివారం పరిశీలించారు. మండల పరిధిలోని పందిళ్లపల్లి, రామన్నపేట గ్రామాల్లో ఉన్న 8 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసులు ముందస్తుగా ఎలాంటి చర్యలు చేపట్టిందీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం వేటపాలెం పోలీస్ స్టేషన్‌లో ప్రతి గదినీ కలియతిరిగారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అబ్జర్వర్‌తో మాట్లాడడానికి దాదాపు గంట పాటు స్థానిక మీడియా వేచి ఉన్నప్పటికీ మీడియాతో మాట్లాడేది లేదంటూ తన వాహనంలో వెళ్లిపోయారు. ఈ సందర్భంగా ఆయన వెంట చీరాల డిఎస్‌పి బేతపూడి ప్రసాద్, రూరల్ సిఐ నిమ్మగడ్డ సత్యనారాయణ, వేటపాలెం ఎస్ఐ జి సురేష్ ఉన్నారు.

మాట్లాడుతున్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రశేఖర్

ఐటీ అభివృద్ధికి జగన్ విశేష కృషి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

రాష్ట్రంలో ఐటీ రంగం అభివృద్ధికి సీఎం జగన్మోహన్‌రెడ్డి విశేషంగా కృషి చేశారని వైసిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. హైదరాబాద్ ఎర్రగడ్డలో ఐటీ వింగ్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఈ సందర్భంగా తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను ఆదరించి, అభిమానించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వెన్నా హనుమారెడ్డి, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుముల శ్రీనివాసరెడ్డి, వైసిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యూసుఫ్, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మా యల్లేష్ యాదవ్, నాయకులు సింగారెడ్డి పోలిరెడ్డి, సయ్యద్ జబీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న గీత

ముత్తుముల సోదరి గీత ప్రచారం

ప్రజాశక్తి-రాచర్ల

రాచర్ల మండలం, సత్యవోలు పంచాయతీలో టిడిపి కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి సోదరి చిట్యాల గీత గ్రామంలోని అవ్వ తాతలు, మహిళలను కలుసుకొని కూటమి మేనిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. నాడు తెలుగుదేశం హయాంలో అశోక్‌రెడ్డి గ్రామాల్లో చేసిన అభివృద్ధిని ప్రజలకు గుర్తు చేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో గిద్దలూరు టిడిపి కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మాజీ జెడ్‌పిటిసి సభ్యురాలు పిడతల సరస్వతి, స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కవాతు నిర్వహిస్తున్న కేంద్ర పోలీసు బలగాలు

వైపాలెంలో పోలీసు కవాతు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో మనోధైర్యాన్ని నింపేందుకు పోలీసు కవాతు నిర్వహిస్తున్నట్లు యర్రగొండపాలెం సిఐ రాములు నాయక్ తెలిపారు. కేంద్ర పోలీసు బలగాలతో ఆదివారం యర్రగొండపాలెం పట్టణంలో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకోవాలని కోరారు. ఎవరైనా అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఎన్నికల సమయంలో ఎటువంటి కేసులు నమోదైనా అవి జీవితాంతం వెంటాడుతూనే ఉంటాయని పేర్కొన్నారు. బంగారు భవిష్యత్తు కలిగిన యువకులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా ఉండాలని కోరారు.

నేడు మాగుంట పర్యటన

ప్రజాశక్తి-గిద్దలూరు

గిద్దలూరు నియోజకవర్గంలో సోమవారం ఒంగోలు టీడీపీ ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి పర్యటించనున్నట్లు స్థానిక టీడీపీ కార్యాలయం తెలిపింది. నియోజకవర్గంలోని అర్థవీడు, కంభం, బేస్తవారిపేటలో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డితో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.

వైసిపి, టిడిపిలను నమ్మొద్దు: కాంగ్రెస్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వైసిపి, టిడిపి పార్టీలను నమ్మి మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బూదాల అజితారావు అన్నారు. ఆదివారం మండలంలోని శాంతినగర్, గాంధీ నగర్ గిరిజన గూడేల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అక్కడి గిరిజనులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నిర్మించిన పక్కా గృహాల్లోనే మీరంతా ఉంటున్నారని తెలిపారు. అప్పట్లో చెంచు గూడేలు కళకళలాడుతుండేవన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి, టిడిపిలు గిరిజనులను పూర్తిగా విస్మరించాయని అన్నారు. గిరిజన గూడేలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని కోరారు. ముందుగా యర్రగొండపాలెం పట్టణంలో గౌస్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన 25 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి. ఈ కార్యక్రమంలో నాయకులు రువ్వల శ్రీను, బాలకృష్ణారెడ్డి, సూరి, వెంకటరెడ్డి, గౌస్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్యకర్తలతో అజితారావు

పాఠశాల అభివృద్ధికి సహకారం

ప్రజాశక్తి-చీమకుర్తి

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధికి 1985-86 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సహకారం అందించాలని తీర్మానించారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పలువురు విద్యార్థులు పాల్గొని మాట్లాడారు. మద్దిపాడు ఎఎంసి మాజీ అధ్యక్షుడు మారం వెంకారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తాము చదువుకున్నామని, పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఏడుకొండలు, బి వెంకయ్య, ముప్పూరి రంగారావు, గోపురపు శీను, షేక్ తాజావుద్దీన్, బక్క రత్నం, కామయ్య, హెప్సిబా, కోటేశ్వరి, సుబ్బమ్మ పాల్గొన్నారు.

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

గ్రంథాలయంలో 'చదవటం మా కిష్టం'

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ, ఒంగోలు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆదివారం 'చదవటం మా కిష్టం' కార్యక్రమం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా కవి, రచయిత, వ్యక్తిత్వ వికాసకులు జాలాది మోహన్ మాట్లాడుతూ పిల్లల చేత దేశ నాయకుల జీవిత చరిత్రలకు సంబంధించిన కథలు చదివించారు. ఈ కార్యక్రమంలో ఉప గ్రంథ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి, గ్రంథాలయ సిబ్బంది కె సంపూర్ణమ్మ, ఎస్ అనిల్, సామాజిక కార్యకర్త నున్నా ఆంజనేయులు పాల్గొన్నారు.

చందనారెడ్డి, పుష్పలీల ప్రచారం

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమం జరగాలంటే ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి సతీమణి చందనారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి సతీమణి పుష్పలీల ప్రజలను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా వీరు ఆదివారం గిద్దలూరు మండలం సంజీవ రాయునిపేట గ్రామంలో ఇంటింటికీ తిరిగి టిడిపి ఉమ్మడి మ్యానిఫెస్టో అంశాలను ప్రజలకు వివరించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డికి, గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

ప్రచారంలో మాగుంట చందనారెడ్డి, ముత్తుముల పుష్పలీల

మేరుగు చందన్ నాగ్ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని పేర్నమిట్ట 42వ డివిజన్ పరిధిలోని దామచర్ల ఆంజనేయులు కాలనీలో ఆదివారం బాపట్ల జిల్లా వైసిపి యువజన విభాగం అధ్యక్షులు మేరుగు చందన్‌నాగ్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి మే 13న జరగబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని అన్నారు. వైసిపి సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ మేరుగు నాగార్జునను, బాపట్ల ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరుతూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు మండల పార్టీ అధ్యక్షుడు దుంపా చెంచిరెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ దుంపా యలమంద రెడ్డి, కార్పొరేటర్ నూకతోటి మస్తానమ్మ ఈశ్వరరావు, పేర్నమిట్ట ఆరు డివిజన్ల జెసిఎస్ ఇన్‌ఛార్జి కత్తినేని శ్రీనివాసరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మేరుగు చందన్ నాగ్

అశోక్‌రెడ్డికి బీసీ సంక్షేమ సంఘం మద్దతు

ప్రజాశక్తి-గిద్దలూరు

ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డికి రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం తమ సంపూర్ణ మద్దతు తెలియచేసింది. ఆదివారం మధ్యాహ్నం గిద్దలూరు పట్టణంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మే 13న జరిగే ఎన్నికల్లో గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ముత్తుముల అశోక్‌రెడ్డిని గెలిపించేందుకు ప్రతి ఒక్క బీసీ సోదరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీసీల సంక్షేమం తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి పాలనలో అనేకమంది బీసీలపై దాడులు, దౌర్జన్యాలు తప్ప సంక్షేమం ఎక్కడా జరగలేదని అన్నారు. బీసీలకు వెన్నుపోటు పొడిచిన ఘనత వైసిపి ప్రభుత్వానిదేనని, రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి బీసీలంతా తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు టిడిపి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం యూత్ అధ్యక్షులు కుమ్మరి క్రాంతికుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, డాక్టర్ జెవి నారాయణ, బిల్లా రమేష్, అవులమంద శ్రీనివాసులు, వేములపాటి చంటి, విశ్వబ్రాహ్మణ సేవ సంఘం బంగారు శ్రీనివాసచారి తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

అశోక్‌రెడ్డికి మద్దతు తెలుపుతున్న రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం

ఎన్నికల ప్రచారంలో ఇండియా వేదిక నేతలు

అడుసుమల్లిని గెలిపించండి

ప్రజాశక్తి - మేదరమెట్ల

మే నెల 13న జరిగే ఎన్నికల్లో ఇండియా వేదిక బలపరచిన కాంగ్రెస్ అభ్యర్థి అడుసుమిల్లి కిషోర్ బాబును గెలిపించాలని సిపిఎం నాయకులు మొండ్రు ఆంజనేయులు కోరారు. మండలంలోని ప్రాశంగులపాడులో ఆయన ఎన్నికల ప్రచారం ఆదివారం నిర్వహించారు. రాష్ట్రంలో రెండు ప్రధాన పార్టీలు ప్రజలను మరిచిపోయారని, అవినీతి, అక్రమాలకు నిలయంగా మారిపోయారని అన్నారు. అవినీతి కేసులు నుండి బయట పడేందుకు రాష్ట్ర హక్కులను హరిస్తున్నారని ఆరోపించారు. ఎంఎల్ఏగా కిషోర్ బాబు, ఎంపిగా జెడి శీలంను గెలిపించాలని కోరారు. ఎస్ కోటేశ్వరరావు, ఎన్ సుబ్బారావు, ఎస్ లక్ష్మణరావు, కె శ్రీనివాసరావు, కె సురేష్ పాల్గొన్నారు.

ఎన్నికల విధులపై సమీక్ష

ప్రజాశక్తి - పర్చూరు

ఓటరు స్లిప్పుల పంపిణీ, హోమ్ ఓటింగ్ షెడ్యూల్ వివరాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎన్నికల అధికారి జి రవీందర్ తెలిపారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్పులను బిఎల్ఓలు ఇంటింటికి తిరిగి 28నుండి ది మే 07వరకు పంపిణీ చేస్తారని తెలిపారు. 85ఏళ్ళ పైబడిన ఓటర్లకు, 40శాతం పైబడిన వికలాంగులైన పిడబ్ల్యుడి ఓటర్లకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఫారం -12డి పంపిణీ చేశామని తెలిపారు. పర్చూరు, కారంచేడు, ఇంకొల్లు ఏఆర్ఓలు సిహెచ్ సుబ్బయ్య, మెహెర్ బాబు, ప్రమీల, డిప్యూటీ తహశీల్దారు పి సూర్యనారాయణ పాల్గొన్నారు.

దాతల సహకారంతో చలివేంద్రం

ప్రజాశక్తి - పొదిలి

వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు దాతల సహకారంతో పట్టణంలో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు మానవత సేవా సంస్థ కమిటీ సభ్యులు తెలిపారు. ఎండల తీవ్రత తగ్గేంత వరకు చలివేంద్రాన్ని కొనసాగించనున్నట్లు చెప్పారు. స్థానిక చిన్న బస్టాండులో ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని నేడు ప్రారంభించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు కళ్ళం వెంకట సుబ్బారెడ్డి, ముప్వల పార్థసారథి పాల్గొన్నారు.

29నుండి వేసవి విజ్ఞాన శిబిరాలు

ప్రజాశక్తి - సంతమాగులూరు

స్థానిక గ్రంధాలయ శాఖ నందు ఈనెల 29నుండి జూన్ 7వరకు విద్యార్థినీ, విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథపాలకుడు బాదం విజయ భాస్కరరెడ్డి తెలిపారు. వివిధ రకాలైన పుస్తకాలను చదివించటం, వివిధ రకాలు ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 40 రోజుల కార్యక్రమాన్ని విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు

ప్రజాశక్తి - బాపట్ల

మద్యం అక్రమ రవాణ, నగదు తరలింపు నివారించేందుకు పోలీసులు వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు సీఐ శ్రీనివాసులు కొత్త బస్టాండ్ సెంటర్లో వాహనాలు తనిఖీ చేపట్టారు. మద్యం, లెక్కకు మించి నగదు తరలిస్తూ పట్టుపడితే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు.

హెలిప్యాడ్ ప్రాంగణ ఏర్పాట్లు

ప్రజాశక్తి - మర్రిపూడి

ఈనెల 30న విచ్చేయుచున్న సినీ నటులు బాలకృష్ణ పర్యటన కోసం టిడిపి శ్రేణులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. మండల కేంద్రం నుండి శ్రీ పృద్యుల గిరి లక్ష్మీ నరసింహస్వామి కొండకు వెళ్లే మార్గంలో గ్రామానికి కిలోమీటర్ దూరంలో హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. అందుకోసం డోజర్లు, రోడ్డు రోలర్లతో భూమిని చదును చేశారు. హెలిపాడ్ నుండి రోడ్డు మార్గంలో సభా స్థలికి చేరుకుంటారని నాయకులు తెలిపారు.

వైసిపి అభ్యర్థుల విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని మైలవరంలో వైసీపీ ఎంఎల్ఎ అభ్యర్థి వరకూ అశోక్ బాబు, బాపట్ల ఎంపి అభ్యర్థి నందిగం సురేష్ ఆదివారం ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికి తిరిగి సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో పత్రాలను అందజేశారు. రానున్న ఎన్నికల్లో అభివృద్ధి, సంక్షేమం కోసం మరోసారి గెలిపించాలని కోరారు. ఎంపి నందిగం సురేష్ గ్రామంలోని దళితవాడలో సందర్శించి సమస్యలు అడిగి తెలుసు కున్నారు. గత ఐదేళ్లలో అభివృద్ధి చేపట్టేందుకు తనకు అవకాశం కలగలేదని మరోసారి గెలిపిస్తే అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు, హేమ సుందరరావు, తులసి రంగారావు, ఉప సర్పంచ్ కర్ర జయశ్రీ, ఎంపీపీ డివి లలిత కుమారి, జెడ్పీటీసీ టీ ఉదయభాస్కరి, కె పిచ్చయ్య శాస్త్రి పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో నందిగం సురేష్ అశోక్ బాబు

అభివృద్ధి, సంక్షేమం కోసం టిడిపిని గెలిపించండి

ప్రజాశక్తి - పంగులూరు

రాష్ట్రంలో ఎస్సీల సంక్షేమం కోసం కేటాయించిన రూ.వేల కోట్లను ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించిన జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఓడించి, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసే టిడిపిని గెలిపించాలని టిడిపి దళిత నాయకులు కోరారు. మండలంలోని కల్లం వారిపాలెం, చిన్నమల్లవరం గ్రామాల్లో దళితుడా మేలుకో - నిజం తెలుసుకో కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. టిడిపి విధానాలను తెలిపారు. టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు వలపర్ల సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఎస్సీ కార్పొరేషన్ నుండి ఎస్సీలకు అందవలసిన నిధులు దారి మళ్లించారని అన్నారు. వైసిపి ప్రభుత్వం రద్దు చేసిన 27పథకాలను వివరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎంఎల్ఏగా గొట్టిపాటి రవికుమార్, ఎంపిగా టి కృష్ణ ప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మంద ఆమోస్, ఉన్నం రవికుమార్, రేణింగవరం మాజీ సర్పంచ్ అమర్తపూడి ఏసోబు (చిన్ను), టిడిపి మండల మాజీ కార్యదర్శి తెలగతోటి రాధాకృష్ణమూర్తి, వలేరు దాసు, దయాసాలు, పత్తిపాటి దానియేలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో టిడిపి దళిత నాయకులు

వైసిపిలో చేరిన వారితో చెవిరెడ్డి భాస్కరరెడ్డి

చెవిరెడ్డి సమక్షంలో వైసీపీలో చేరిక

ప్రజాశక్తి - పొదిలి

పట్టణంలోని శ్రావణి ఎస్టేట్‌లో వైసిపి రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో 200మంది ఒంగోలు ఎంపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. ఎంపిగా తనను, ఎంఎల్ఏగా అన్నా రాంబాబును గెలిపించాలని కోరారు. కంభం మాజీ ఎంఎల్ఎ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మార్కాపురం మార్కెట్ చైర్మన్ షంషీర్ అలీ బేగ్ పాల్గొన్నారు.

అందరికీ ఆపద్బాంధవుడు

ప్రజాశక్తి - మార్కాపురం

వైసీపీ అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు అందరినీ ఆదుకునే ఆపద్బాంధవుడని మున్సిపల్ వైస్ చైర్మన్ ఇస్మాయిల్ పేర్కొన్నారు. ఆయన ఎన్నో విధాలుగా పేద ప్రజలను ఆదుకున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో అన్నా రాంబాబుతో పాటు ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరారు. 16వ వార్డులో ప్రచారం నిర్వహించారు. కౌన్సిలర్ దరివేముల హర్షిత పాల్గొన్నారు.

ఇస్లాంపేటలో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి - మార్కాపురం

పట్టణంలోని ఇస్లాంపేట్ మసీదు నుంచి వైసిపి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసిపి ఎంఎల్ఏ అభ్యర్థి అన్నా రాంబాబు, ఎంపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

కాంగ్రెస్ అభ్యర్థి అన్వర్ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

తనకు ఎంఎల్ఏగా అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ అభ్యర్థి సయ్యద్ జావిద్ అన్వర్ పేర్కొన్నారు. సిపిఎం, సిపిఐ, ఆమ్ ఆద్మీ పార్టీ బలపరిచిన ఆయన పట్టణంలోని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ మేనిఫెస్టో వివరించారు.

టిడిపిలో చేరిన నాయకులతో ఆనందబాబు

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - వేమూరు

అమర్తలూరు మండలం కూచిపూడి గ్రామం నుండి వైసిపికి చెందిన 15 కుటుంబాలు టిడిపి అభ్యర్థి నక్కా ఆనందబాబు సమక్షంలో టిడిపిలో ఆదివారం చేరారు. ఆయన టిడిపి కండువ కప్పి టిడిపిలోకి స్వాగతం పలికారు. టిడిపితోనే అభివృద్ధి జరుగుతుందనే టిడిపిలో పనిచేసేందుకు సిద్ధమైనట్లు పేర్కొన్నారు. రానుంది ఎన్నికల్లో టిడిపిని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కలిసికట్టుగా పనిచేయాలని కోరారు.

కంటి వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి - పంగులూరు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక రోటరీ భవన్ దగ్గర ఆదివారం నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి 200 మంది హాజరయ్యారు. వీరిలో 140మందికి కంటి ఆపరేషన్లు చేయాలని గుర్తించారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు కరణం హనుమంతరావు, రోటరీ డిస్ట్రిక్ట్ చైర్మన్ చిలుకూరి వీర రాఘవులు మాట్లాడారు. శంకర్ నేత్ర వైద్యశాల వైద్యులు, కాలేషా వలి, రోటరీ సభ్యులు జాగర్లమూడి సుబ్బారావు (జెకెసి), పోలిశెట్టి సీతారామయ్య, తాటి చిన సుబ్బారావు పాల్గొన్నారు.

వాట్సాప్ గ్రూపులో విమర్శలొద్దు

ప్రజాశక్తి - బాపట్ల

ఒకరినొకరు రెచ్చ కొట్టుకునే విమర్శలు చేసుకుంటూ శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ శ్రీనివాసులు హెచ్చరించారు. ఆయన విలేకరులతో ఆదివారం మాట్లాడారు. పర్రె కోటయ్య, జోగి రాజా అనే వ్యక్తులు సోషల్ మీడియాలో ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ రెచ్చ కొట్టుకునే వ్యాఖ్యలతో రెచ్చగొట్టే ధోరణి ఆపకపోతే వారిద్దరిని డిఎస్పి మురళీకృష్ణ ఆధ్వర్యంలో పోలీసు స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

టిడిపిలో చేరిన వారితో ఎంఎల్ఏ గొట్టిపాటి రవికుమార్

గొట్టిపాటి సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - పంగులూరు

వైసిపి మండల మాజీ కన్వీనర్ యర్రం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కల్లంవారిపాలెం గ్రామానికి చెందిన పలువురు వైసిపి కార్యకర్తలు ఎంఎల్ఏ గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో ముప్పవరంలోని టిడిపి కార్యాలయంలో ఆదివారం టిడిపిలో చేరారు. వారికి టిడిపి కండువాలు మెడలో వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో భవనం రామిరెడ్డి, భవనం రోహిత్ రెడ్డి, భవనం చిన్నఅంజిరెడ్డి, అలవల అంజిరెడ్డి, పాలపర్తి సాంబయ్య, గుడిపాటి పెద్దాడ్డిరెడ్డి, గుడిపాటి శివనాగిరెడ్డి, ఓలేరు ఇస్సాకు, మన్నం కోటయ్య పాల్గొన్నారు.

నీలంరాజుకు ఘన నివాళి

ప్రజాశక్తి - అద్దంకి

శ్రీ కాళికాసమేత కమఠేశ్వరస్వామివారి ఆలయంలో సృజన సాహిత్య సమావేశం ఆదివారం నిర్వహించారు. లక్కరాజు శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. మలాది శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేశారు. వారణాసి రఘురామశర్మ పద్యాలను ఆలపించారు. నీలంరాజు నరసింహారావుకు సృజన ఘనంగా నివాళి అర్పించారు. సభలో యు దేవపాలన, డివిఎం సత్యనారాయణ, జ్యోతి చంద్ర మౌళి, సృజన అధ్యక్షులు గాడేపల్లి దివాకర్ దత్, రుద్రయ్య, చప్పిడి వీరయ్య పాల్గొన్నారు.

అరాచక ప్రభుత్వాన్ని గద్దె దించాలి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ప్రజలకు సంక్షేమం, అభివృద్ధిని అందించాల్సిన ప్రభుత్వాన్ని వైఎస్ జగన్ మద్యం వ్యాపారంలోకి దింపారని టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఏలూరి సాంబశివరావు ఆరోపించారు. జొన్నతాళి, చిమ్మిరిబండ, రాజుగారిపాలెం, దేగరమూడి, వలపర్లలో ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. జగన్ ప్రజల నమ్మకాన్ని దుర్వినియోగం చేశాడని ఆరోపించారు. ప్రజల ఆశలు ఆకాంక్షలతో ఆడుకున్న జగన్‌కు గుణపాఠం తప్పదని హెచ్చరించారు. రాజధాని లేకుండా చేశారన్నారు.

వైసిపి మేనిఫెస్టోలో డ్వాక్రా రుణమాఫీ ఎక్కడ?

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని చందలూరులో టిడిపి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్‌కు మద్దతుగా సతీమణి గొట్టిపాటి ఝాన్సీ ఇంటింటా ఎన్నికల ప్రచారం ఆదివారం చేశారు. సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఎంఎల్ఏగా గొట్టిపాటి రవికుమార్, ఎంపిగా టి కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన నేతలు, గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.

వికలాంగుల సంక్షేమం కోరే వాళ్లకే..

ప్రజాశక్తి - సంతమాగులూరు

దివ్యాంగుల సంక్షేమం కొరకు తోడ్పాటు అందించే రాజకీయ పార్టీకే తమ ఓట్లు వేస్తామని వికలాంగుల సంఘం అధ్యక్షులు తోడేటి కోటేశ్వరరావు తెలిపారు. స్థానిక బస్టాండ్ సెంటర్ సమీపంలో దివ్యాంగుల సమావేశం ఆదివారం నిర్వహించారు. నియోజకవర్గంలో 3,500 మంది దివ్యాంగులు ఉన్నారని అన్నారు. ప్రతి దివ్యాంగుడికి నెలకు రూ.10వేలు పెన్షన్ ఇవ్వాలని కోరారు. ఇంటి స్థలం మంజూరు చేసి ఇల్లు కట్టించి ఇవ్వాలని కోరారు. విద్యుత్‌పై రాయితీ కల్పించాలని అన్నారు. అర్హత గల దివ్యాంగుడికి మూడు చక్రాల సైకిల్ ఇప్పించాలని అన్నారు. రేషన్ షాప్ డీలర్ షిప్ కేటాయించాలని కోరారు. బాలింత దివ్యాంగురాలికి ప్రసూతి సమయంలో రూ.20వేల ఆర్థిక సహాయం అందజేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రస్థాయిలో ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

సిపిఎం నాయకుడు సుబ్బారావు మృతి

నివాళులర్పించిన జిల్లా కార్యదర్శి గంగయ్య

ప్రజాశక్తి-కొల్లూరు

సుబ్బారావు మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

కొల్లూరు మండల పరిధిలోని అనంతవరం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు ధూళిపాళ్ల సుబ్బారావు(102) ఆదివారం సగృహంలో వయోభారంతో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య సందర్శించి.. నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం అగ్ర నేతలు పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్య, మోటూరు హనుమంతరావు, కొరటాల సత్యనారాయణతో సుబ్బారావుకు మంచి పరిచయాలున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా వారి కుటుంబసభ్యులకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి ఫోన్ చేసి పరామర్శించారు. సుబ్బారావుకు నివాళులర్పించిన వారిలో సిపిఎం జిల్లా నాయకులు టి.కృష్ణమోహన్, మునక శివసాంబిరెడ్డి, తెనాలి ప్రజా వైద్యులు డాక్టర్ భీమవరపు సాంబిరెడ్డి, సిపిఎం కొల్లూరు మండల నాయకులు బి సుబ్బారావు, వేములపల్లి వెంకటరామయ్య, కృపానందం, నాగమల్లేశ్వరరావు, సురేష్, భట్టిప్రోలు సిపిఎం నాయకులు బి.సత్యనారా యణ రామస్వామి, కె.నాగమల్లేశ్వరరావు, జి.నాగరాజు ఉన్నారు.

ఆదరించండి..అభివృద్ధి చేస్తా..: బిఎన్

ప్రజాశక్తి-సంతనూతలపాడు

పార్టీలో చేరిన వారితో బిఎన్.విజయ్‌కుమార్

మీ అందరూ పెద్ద మనసుతో తనను ఆదరిస్తే.. అభివద్ధి చేస్తానని టిడిపి సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థి బిఎన్.విజయ్‌కుమార్ ప్రజలను కోరారు. మండలంలోని గురవారెడ్డిపాలెంలో శనివారం రాత్రి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివద్ధి జరగాలంటే టిడిపిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి తేనేటి కృష్ణప్రసాద్ భార్య తేనేటి శిరీష, మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రొఫెషనల్ వింగ్ ఆధ్వర్యంలో మండలంలోని బొడ్డువారిపాలెం, గంగవరం గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

టిడిపిలో చేరిక

నాగులుప్పలపాడు: మండలంలోని తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన టిడిపి మండల కార్యదర్శి కాకర్ల లక్ష్మీవరప్రసాద ఆధ్వర్యంలో తక్కెళ్ళపాడు ఎస్ సి కాలనీకి చెందిన 20 కుటుంబాల వారు వైసిపి నుండి టిడిపిలోకి ఆదివారం చేరారు. వారికి టిడిపి అభ్యర్థి బి.ఎన్ విజయ్‌కుమార్ టిడిపి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు తేళ్ల మనోజ్‌కుమార్, జడ్‌పి మాజీ చైర్మన్ మారెళ్ల వెంకటశేషయ్య, దివి పున్నారావు పాల్గొన్నారు.

మద్దిపాడు: ఎమ్మెల్యే అభ్యర్థి బిఎన్.విజయ్‌కుమార్ నివాసంలో ఆయన సమక్షంలో ఆదివారం పలువురు టిడిపిలో చేరారు. మండల పరిధిలోని అన్నంగి గ్రామానికి చెందిన 10 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నాయి. కార్యక్రమంలో తేనెటి శిరీష, మండల అధ్యక్షులు మండవ జయంత్ బాబు, మండవ గోపీచంద్, శ్రీనివాసరావు, గ్రామ అధ్యక్షులు నారిపెద్ది అనిల్ పాల్గొన్నారు.

మద్యం విక్రయాలపై గట్టి నిఘా: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థుల ప్రచారం కీలక దశలో ఉన్న నేపథ్యంలో మద్యం విక్రయాలు, తదితరాలపై గట్టి నిఘా ఏర్పాటుచేయాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మద్యం అక్రమ రవాణా, మద్యం విక్రయాలు తదితర విషయాలపై పోలీస్, ఎక్సైజ్, సెబ్, ఎన్నికల వ్యయ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుండి నేటి వరకు 2,450 మందిని బైండోవర్ చేశామని, అదేవిధంగా జిల్లాలో ఇప్పటివరకు 28 లక్షల 45 వేల రూపాయల విలువ గల 22,886 లీటర్ల మద్యాన్ని సీజ్ చేశామని పేర్కొన్నారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ అరుణకుమారి పాల్గొన్నారు.

తెలుగుదేశంలోకి స్నేహలత

ప్రజాశక్తి-టంగుటూరు

స్నేహలత టిడిపిలో చేరిన సందర్భంగా మాట్లాడుతున్న సత్య

టంగుటూరు, అరుంధతి నగర్‌కు చెందిన కురుగుంట్ల స్నేహలత 100 కుటుంబాలతో ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. టిడిపి సీనియర్ నాయకులు దామచర్ల సత్య, మాగుంట రాఘవరెడ్డి, కొండపి నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి బాలవీరాంజనేయస్వామి సమక్షంలో టంగుటూరులో ఆదివారం సాయం త్రం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో కామని విజయ్‌కుమార్, జయంత్‌బాబు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వారితో మాగుంట

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

టిడిపి ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి, యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి సమక్షంలో దర్శి నియోజకవర్గం తాళ్ళూరు మండలానికి చెందిన పలువురు వైసిపి నేతలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక రాంనగర్ 2వ లైన్‌లోని మాగుంట కార్యాలయంలో దర్శి నియోజకవర్గం, తాళ్ళూరు మండలం బెల్లంకొండవారిపాలెం సర్పంచ్ సుమలత, ఆమె భర్త శ్రీకాంత్‌రెడ్డి, ఎంపిటిసి సరస్వతి ఆమె భర్త గోడ ప్రభాకర్‌రెడ్డి, గోడ జయరామిరెడ్డి, దోసకాయల ప్రభాకర్ రెడ్డి, లక్ష్మీరెడ్డి సుబ్బారెడ్డి, గువ్వల సాంబిరెడ్డితో పాటు పలు కుటుంబాలు టిడిపిలో చేరాయి. పార్టీలో చేరిన వారికి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి, యువ నాయకులు రాఘవరెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. మాజీ స్క్వాయర్ బోర్డు మెంబర్ కెపిఎస్ రత్నరాజు ఆధ్వర్యంలో ఒంగోలు నగరానికి చెందిన వైసిపి నాయకులు శిరీష, వినయ్ చంద్, నవీన్‌కుమార్ తెలుగుదేశం పార్టీలో చేరారు. టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

మాట్లాడుతున్న వక్తలు

ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు నిర్వహించాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలో రాజ్యాంగ బద్ధంగా ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు నిర్వహించా లని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ఒంగోలు ప్రెస్ క్లబ్‌లో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ(ఒపిడిఆర్) ఆధ్వర్యంలో 18వ సార్వత్రిక ఎన్నికలు-రాజ్యాంగం-ప్రజాస్వా మ్యం అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం ఆదివారం జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించిన ఒపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్‌రావు మాట్లాడుతూ నేడు జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు స్వేచ్ఛగా తమకు నచ్చిన పార్టీకి, అభ్యర్థికి ఓటు వేసే వాతావరణం ఉండాలన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి మిత్రపక్ష కూటమిని, బిజెపిని బల పరుస్తున్న పార్టీలను ఓడించాలని రాజ్యాం గాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. బిఎస్‌పి జిల్లా అధ్యక్షులు తాటిపర్తి వెంకటస్వామి మాట్లాడుతూ తరతరాలుగా పెత్తందారీ పార్టీలు రాజ్యాంగాన్ని, ప్రజాస్వా మ్యాన్ని పక్కనపెట్టి తమ ఇష్టానుసారంగా పరిపాలన సాగిస్తున్నారన్నారు. పౌర ప్రజాసంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఎన్నికల నిఘా కమిటీని ఏకగ్రీవంగా రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, సోషల్ డెమొక్రటిక్ ఫోరం కన్వీనర్ కత్తి కళ్యాణ్, ఒపిడిఆర్ జిల్లా అధ్యక్షులు గాలి సంగీతరావు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు రాఘవులు పాల్గొన్నారు.

బిజెపి, దాని మిత్రపక్షాలను ఓడించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్

ప్రజాశక్తి-పామూరు

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్

బిజెపి, దాని మిత్రపక్షాలైన టిడిపి, జనసేన పార్టీ అభ్యర్థులను వైసిపి అభ్యర్థులను ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎస్‌పురం, పామూరు కార్యకర్తల సమావేశం ఊసా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ బిజెపి పది సంవత్సరాల పరిపాలనలో దేశాన్ని అప్పులు పాలు చేసిందని ఆరోపించారు. నరేంద్రమోడీని గద్దె దించితే గానీ ఈ దేశం బాగుపడదన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ప్రజలపై పన్నుల పేరుతో అధిక భారం మోపిందన్నారు. అధికారపక్ష నాయకులు, ప్రతిపక్ష నాయకులు వచ్చి ఓటు అడిగితే ఏం చేశారని నిలదీయాలని పిలుపునిచ్చారు. సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మౌలాలి, సిపిఎం పామూరు మండల కార్యదర్శి కొమ్మాలపాటి మాల్యాద్రి పాల్గొన్నారు.

200 మందికి ఉచిత వైద్యసేవలు

ప్రజాశక్తి-ముండ్లమూరు

మందులు అందజేస్తున్న దృశ్యం

వైద్యసేవలందిస్తున్న డాక్టర్

మ్యాక్స్‌కేర్ సాయి తిరుమల సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో బోడపాటి హనుమంతరావు, యాళ్ళ మోహన్‌రావు తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ముండ్లమూరు మండలంలోని వేంపాడులో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 200 మంది రోగులకి వైద్య పరీక్షలు నిర్వహించి.. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. శిబిరంలో డాక్టర్లు వై.శివప్రసాద్, వై.శ్రీహర్ష, మన్నే గౌతం, హిమశ్వేత, రంజిత్‌కుమార్, లక్ష్మీమానస, శంకర్, శంకర్ మహదేవ్ రోగులను పరీక్షించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు మేదరమెట్ల కొండలరావు, సుబ్బారావు, ముప్పాళ్ళ కోటేశ్వరరావు, హైకోర్టు అడ్వకేట్ జివిఎల్.మూర్తి, ధన్వంతరావు, బోడపాటి వెంకటరావు రోగులకి భోజనం వసతి కల్పించారు. ఆపరేషన్ అవసరమైన వారిని నరసరావుపేట హాస్పిటల్‌కు సిఫారసు చేశారు. కార్యక్రమంలో హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ వెంకటరామయ్య, హాస్పిటల్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్ వైద్యులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

మాట్లాడుతున్న దామచర్ల జనార్ధన్

న్యాయవాదులకు అండగా ఉంటా..

ఆత్మీయ సమావేశంలో టిడిపి అభ్యర్థి దామచర్ల

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపు అత్యవసరమని, తనను ఆదరిస్తే అధికారంలోకి రాగానే న్యాయవాదులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని టిడిపి-బిజెపి-జనసేన కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధనరావు తెలిపారు. స్థానిక ఆస్రోనా కళ్యాణ మండపంలో ఆదివారం రాత్రి న్యాయవాదులతో ఆత్మీయ సమావేశం జరిగింది. కార్యక్రమంలో కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధనరావు, టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమానికి న్యాయవాది సన్నిబోయిన శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు, మెడి క్లెయిమ్ రూ.5 లక్షలు ఇస్తుందన్నారు. ప్రమాద బీమాలో రూ.15 లక్షలు ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. సమావేశంలో జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, ఒంగోలు బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగిశెట్టి మోహన్‌దాస్, టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు మొలకలపల్లి అజయ్‌బాబు, న్యాయవాది, జనసేన పార్టీ లీగల్ అడ్వయిజర్ సుంకర సాయిబాబు పాల్గొన్నారు.